సాక్షి 24/7
విజయనగరం
మంగళవారం 1-8-2017

తరతరాలుగా భూములు సాగు చేసుకుంటున్నారు... ఏటా భూమి శిస్తు చెల్లిస్తున్నారు... వాటిపై పండించే పంటలు అనుభవిస్తున్నారు... కానీ రికార్డు పరంగా వారికి హక్కులు ఉండటంలేదు. ఆన్‌లైన్‌లో ఆ వివరాలు నమోదు కావడంలేదు. వంశపారంపర్యంగా కొందరికి భూమి సంక్రమించింది. నిరాటంకంగా వారు ఆ భూములను అనుభవిస్తున్నారు. కానీ వారి పేరున రికార్డుల్లో నమోదు కావడం లేదు. దీనివల్ల ప్రభుత్వం అందించే సౌకర్యాలకు వారు నోచుకోవడంలేదు. ఇలాంటి సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ శాఖ నిర్వహించే సదస్సుల్లో వచ్చే వినతులన్నీ అంకెల గారడీని తలపిస్తున్నాయి. సమస్య తీరకుండానే... పరిష్కారమైనట్టు వారు లెక్క తేల్చేస్తున్నారు.

సమస్య సురక్షితం... పరిష్కారం శూన్యం...

రెండు విడతల మీ ఇంటికి మీ భూమి సదస్సుల్లో
వచ్చిన వినతులు: 1,43,678
పరిష్కరించినవి: 1,17,817
తిరస్కరించినవి: 25,861
పెండింగ్: 0

తొలివిడతలో వచ్చిన దరఖాస్తులు: 1,11,311
పరిష్కారం : 90,794
తిరస్కారం: 20,517
పెండింగ్: 0

రెండో విడతలో వచ్చిన
దరఖాస్తులు: 32,367
పరిష్కారం: 27,023
తిరస్కారం: 5334
పెండింగ్: 0

'రైతుసేవలో రెవెన్యూశాఖ' కోసం చేపట్టిన గ్రామసభలు: 140
గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులు: 7627

- పరిష్కారం కాని భూ సమస్యలు
- ఫలితమివ్వని మీ ఇంటికి మీ భూమి పోర్టల్
- రెవెన్యూలో చిత్తశుద్ధి లోపం
- తిరస్కరించినవీ పరిష్కారం కిందే లెక్క
- ప్రత్యామ్నాయం చూపని సదస్సులెందుకని పెదవివిరుపు
- శ్రమ తప్ప తమకేమీ ప్రయోజనం లేదంటున్న రైతులు

విజయనగరం గంటస్తంభం:

మీ ఇంటికి మీభూమి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం, అధికారయంత్రాంగం అంకెల గారడీ చేస్తోంది. ఈ కార్యక్రమంలో వచ్చిన అధిక దరఖాస్తులకు పరిష్కారం చూపినట్లు రికార్డుల్లో నమోదు చేసుకుంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ సమస్య పెండింగ్‌లోనే ఉంటోంది. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 'రైతు సేవలో రెవెన్యూ శాఖ'లో వస్తున్న సమస్యలు ఇందుకు అద్దం పడుతున్నాయి. అధికారుల లెక్కలు ప్రకారం రెండు విడతల మీఇంటికి మీభూమి

- మిగతా 2వపేజీలో ▶



రైతుసేవలో రెవెన్యూశాఖలో వినతిపత్రాలు సేకరిస్తున్న అధికారులు

బాలింతల అగచాట్లు



ఈ చిత్రం చూడండి... బాలింతల అగచాట్లకు ఇది దర్పణం పడుతోంది. పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలోని ఇంక్యుబేటర్‌లో చిన్నారులకు పాలు అందించేందుకు వచ్చిన తల్లులు ఇలా నిరీక్షిస్తున్నారు. అక్కడ వారు కూర్చునేందుకు కనీస సౌకర్యాలు లేకపోవడంవల్ల ఎలా ఇరుక్కుని ఉన్నారో చూడండి. ఇదీ మన సర్కారు దవాఖానాల దుస్థితి. - పార్వతీపురంటౌన్

ఆక్రమణ నిజమే....



బడేదేవరకొండ నుంచి వెనక్కు మళ్లిన యంత్రాలు

- బడేదేవరకొండలో అతిక్రమణపై అధికారుల నిర్ధారణ
- సర్వే నంబర్లు మార్చడం వాస్తవమే
- తేల్చి చెప్పిన హైలెవెల్ కమిటీ

సాక్షిప్రతినిధి విజయనగరం:

అక్కడ అక్రమాలపై సాక్షి చెప్పినదే నిజమైంది. బడే దేవరకొండలో అతిక్రమణ వాస్తవమేనని అధికారులు ఓ నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది. సర్వే నంబర్లు మార్చి అటవీ భూమిని మైనింగ్

- మిగతా 2వపేజీలో ▶

3 రోజుల్లో రూ 3 కోట్లు

- జిల్లాలో మూడు రోజుల్లో రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ. 3కోట్లు
- సోమవారం కిక్కిరిసిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు
- నేటినుంచి పెరగనున్న భూముల విలువ
- జిల్లా వాసులపై పడనున్న భారం సుమారు రూ. పదికోట్లు



విజయనగరం ఓబీ కార్యాలయంలో క్రయవిక్రయదారుల సందడి

ఇక ఆస్తుల విలువ... తద్వారా రిజిస్ట్రేషన్ల ధరలూ పెరగనున్నాయి. ఇక ఏమాత్రం ఆలస్యం చేయలేదు. లావాదేవీలు జరుపుకున్నవారంతా గడచిన మూడు రోజులూ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే గడిపారు. యుద్ధ ప్రాతిపదికన రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. తద్వారా జిల్లా రిజిస్ట్రేషన్ శాఖకు కేవలం మూడు రోజుల్లోనే మూడు కోట్ల ఆదాయం సమకూరింది.

విజయనగరం రూరల్:

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు ఒకటో తేదీనుంచి స్థిరాస్తుల మార్కెట్ విలువ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని భూముల విలువ 2 నుంచి 25 శాతం పెంచుతూ భూవిలువల సవరణ కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించడంతో మంగళవారం నుంచి ఆ ధరలు అమలులోకి రానున్నాయి. ఫలితంగా జిల్లాలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు గడచిన మూడు రోజులుగా క్రయవిక్రయదారులతో కిటకిటలాడాయి. వారంరోజుల నుంచి భూ విలువలు పెంచుతారన్న సమాచారంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ల పర్వం ఊపందుకుంది. మార్కెట్ విలువల సవరణ ద్వారా

- మిగతా 2వపేజీలో ▶

ఆక్రమణ నిజమే....



మొదటి పేజీ తరువాయి

ప్రాంతంగా చేసి కోట్ల రూపాయలు దండుకోవాలనుకున్న కాంట్రాక్టర్లు, కొందరు పెద్దల ప్రయత్నాలు వాస్తవమేనని హైలెవెల్ కమిటీ నివేదికలో వెల్లడించినట్టు తెలిసింది. పార్వతీపురం మండలం కోరి గ్రామం సర్వే నంబరు 1లో అత్యంత విలువైన కాస్పేట్ గ్రానైట్ నిక్షేపాలను తవ్వుకోవడానికి అనుమతులు తీసుకున్న ప్రాంతం కాకుండా అటవీ ప్రాంతాన్ని ఆక్రమించి సర్వే నంబర్లను సైతం మార్చేసిన వైనంపై జూలై 5, 6 తేదీల్లో సాక్షి వరుస కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. దీంతో తప్పును ఒప్పుగా చిత్రీకరించాలని చేసిన ప్రయత్నాలకు అడ్డుకట్టపడింది.

కలెక్టర్ జోక్యంతో సీరియస్

సాక్షి కథనాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ నిబంధనల ప్రకారమే సర్వే జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో బడేదేవరకొండ మైనింగ్ ప్రాంతంలో సర్వే నిర్వహించిన హైలెవెల్ కమిటీ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం సాక్షిలో తొలుత పేర్కొన్నట్టు సర్వే నంబర్లు మారాయని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. అంతేగాకుండా అటవీశాఖ వాదిస్తున్నట్లుగా కోర్ గ్రామం సర్వే 1లో ఉన్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలోకే వస్తుందని నిర్ధారించారు. ఇదే విషయాన్ని హైలెవెల్ కమిటీ హైకోర్టుకు కూడా తెలిపింది. కోర్టు వచ్చే నెల 5వ తేదీకి కేసును వాయిదా వేసింది. కాగా బడేదేవరకొండ మైనింగ్ ప్రాంతంలో కాంట్రాక్టర్ యంత్రాలను అక్కడి నుంచి వెనక్కి తీసుకు వెళ్లారు. కోర్టు ఏ విషయాన్నీ తేల్చక ముందే తీర్పు వెలువరించకముందే కాంట్రాక్టర్ పలాయనం చిత్తగించడం విశేషం.

‘పథకం’ పారింది!

అంతా అనుకున్నట్టే అయింది. గ్రామీణ తాగునీటి పథకాల నిర్వహణ కాంట్రాక్టులు దక్కించుకోవడంలో వారి మాయాజాలం పనిచేసింది. పథకం ప్రకారం అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే చక్రం తిప్పి తమ వాళ్లకే వచ్చేలా కథ నడిపారు. లెక్కలేనన్ని నిబంధనలు పెట్టి... కొత్తవారిని పోటీనుంచి తప్పించారు. ఇంకొందరిని భయపెట్టి తమ దారికి తెచ్చుకున్నారు. పోటీలేకుండా జాగ్రత్తపడి వ్యూహరచన చేశారు. ఫలితంగా అనుకున్న ఆ ఇద్దరికే కాంట్రాక్టు దక్కించుకునేలా పాటుపడ్డారు.



అధికారులను ప్రశ్నిస్తున్న కాంట్రాక్టర్లు

- తాగునీటి పథకాల టెండర్లలో మాయాజాలం
- జెడ్పీ అతిథిగృహం నుంచి చక్రం తిప్పిన పాలకపక్ష ఎమ్మెల్యే
- ఆయన సూచనలు తూచా తప్పకుండా అమలు చేసిన అధికారులు
- సాక్షి చెప్పినట్టే అడ్డదారిలో దక్కించుకున్న టెండర్లు

విజయనగరం కంటోన్మెంట్:

రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ కాంట్రాక్టుపై జూలై 27న సాక్షిలో ‘పథకం ప్రకారం టెండర్ ’శీర్షికన ప్రచురితమైన వార్త అక్షర సత్యమైంది. అధికార పార్టీ నాయకుల ఆదేశాలను అధికార యంత్రాంగం అమలు పర్చింది. జిల్లాలో 21 తాగు నీటి పథకాలకు సంబంధించి నిర్వహణ కాంట్రాక్టు ముగియడంతో కొత్తగా నిర్వహణ కోసం టెండర్లు పిలిచారు. మే 27న ఓ సారి, జూన్ 2న మరోసారి టెండర్లు తెరిచే ప్రక్రియ చేపట్టారు. పోటీ ఎక్కువగా ఉండటంతో తమవారికి దక్కవన్న భయంతో తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే సూచనలతో అధికారులు వాటిని చివరి నిమిషంలో రద్దు చేయించారు. అప్పుడు నిర్వహణపై అనుభవం ఉండాలనే కొత్త నిబంధన తెరమీదికి తెచ్చి టెండర్లను మళ్లీ జూలై 27న పిలిచారు.

మారిన నిబంధనలతో తగ్గిన పోటీ

ఈసారి నిబంధనల్లో గ్యాలరీ మరమ్మతుల్లో కూడా అనుభవం ఉండాలని పేర్కొన్నారు. దీంతో పోటీ బాగా తగ్గింది. పార్వతీపురం డివిజన్‌లోని రూ. 3.16 కోట్ల విలువయిన 8 పనులకు జూలై 29న టెండర్లు ఓపెన్ చేయగా, విజయనగరం డివిజన్‌లోని రూ.2.60కోట్ల విలువైన 13 పనులకు సోమవారం(జూలై 31) సాయంత్రం నాలుగు గంటలకు టెండర్లు తెరిచారు. ఈ పనులకు సంబంధించి కొత్తగా నిబంధన పెట్టడంతో గతంలో 96 షెడ్యూళ్లకు సుమారు 60 మంది కాంట్రాక్టర్లు తక్కువకు కోట్‌చేయగా కొత్త నిబంధనతో చివరి టెండర్‌కు తక్కువ మంది వచ్చారు. పార్వతీపురం డివిజన్‌కు 31 దరఖాస్తులు, విజయనగరం డివిజన్‌కు 21 మంది దరఖాస్తు చేశారు. వీరిలో చాలా మందిని బెదిరించడం, హెచ్చరించడంతో చాలా మంది తప్పుకున్నారు.

మరికొంత మందికి డబ్బులు ఇచ్చి టెండర్ వేయకుం డా తమ దారికి తెచ్చుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. టెండరు వేసిన వారిలో ఇప్పుడు కేవలం నలుగురు మాత్రమే మిగిలారు. పార్వతీపురం డివిజన్‌కు నిర్వహించిన టెండర్‌లో ఏ ఇద్దరున్నారో... విజయనగరం డివిజన్ టెండర్‌లోనూ వారే నిలిచినట్టు తెలుస్తోంది. దీని ద్వారా పథకాన్ని ఎంచక్కా టీడీపీ నాయకులు అమలు పరిచారో అర్థమవుతుంది.

తెరవెనుక కథనడిపించిన పాలకపక్ష ఎమ్మెల్యే

జిల్లా కేంద్రానికి అతి సమీపంలోని ఓ ఎమ్మెల్యే జెడ్పీ అతిథి గృహంలో బస చేసి కాంట్రాక్టులు అన్నీ తమను ప్రసన్నం చేసుకున్న వారికి దక్కేలా కథ నడిపించారని పోటీలో నిలిచిన కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం టెండర్లు తెరిచే వరకూ ఆయన కాంట్రాక్టర్లను ఒప్పించడం, తమ దారికి తెచ్చుకోవడానికి శ్రమించారన్న ఆరోపణలు వినిపించాయి. టెండర్ షెడ్యూల్ ఇవ్వడానికి టెండర్లు సమర్పించడానికి గతంలో ఒక రోజు సమయం ఇచ్చేవారని, ఈ సారి అదే రోజున మధ్యాహ్నం ఒంటిగంట సమయంలోనే టెండరు షెడ్యూల్ ఇస్తే నాలుగు గంటలకు టెండర్లు సమర్పించేందుకు గడువు విధించారని, దీని వల్ల పలువురు కాంట్రాక్టర్లను తమ దారికి తెచ్చుకుని వారి ద్వారా టెండర్లు వేయనీయకుండా వ్యవహారాలు నడిపారని అర్హత కోల్పోయిన కాంట్రాక్టర్లు వాపోయారు.

లెస్‌కు వచ్చిన జాబితా సిద్ధం

జిల్లాలో రెండు డివిజన్లలోనూ తాగునీటి పథకాల నిర్వహణకు సంబంధించిన టెండరింగ్ ప్రక్రియ పూర్తయింది. గ్యాలరీ అనుభవం తప్పనిసరిగా ఉండాలనే నిబంధన ఈ ఏడాది వచ్చింది. అందుకే పెట్టాం. లెస్‌కు వచ్చిన టెండరుదారుల జాబితా సిద్ధం చేసి ఈఈకి అందజేయనున్నాం.

– పి.వెంకటరావు, డీఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్

లేనిపోని నిబంధనలతో పక్కదారి



గతంలో రామతీర్థం, భోగాపురం తాగు నీటి పథకాలను సక్రమంగా నిర్వహించాను. ఏడేళ్ల అనుభవం ఉంది. కొత్తగా గ్యాలరీ మరమ్మతుల అనుభవం ఉండాలన్న నిబంధనతో నాకు అవకాశం లేకుండా పోయింది. రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ లేని విధంగా ఈ నిబంధన ప్రవేశపెట్టడం అధికారులకు ఎంత వరకు సబబు?

– జంపాన నాని, కాంట్రాక్టర్, గరివిడి

అనుభవం సర్టిఫికెట్ రాకుండా అడ్డుకున్నారు



జిల్లాలో పలు తాగునీటి పథకాలు సక్రమంగా నిర్వహించాను. నేను వేసిన టెండర్లు రద్దు చేశారు. కొత్తగా అనుభవం ఉండాలన్న నిబంధనతో సర్టిఫికేట్ కావాలని జూన్ 29న దరఖాస్తు చేసినా ఇప్పటికీ ఇవ్వలేదు. టీడీపీ నాయకుల సూచనల మేరకే అధికారులు వ్యవహరించారు. అందువల్ల నాకూ అవకాశం లేకపోయింది.

– బి.మోహనరావు, కాంట్రాక్టర్, గుర్ల

నామినేషన్ పద్ధతిలో ఇచ్చేయాల్సింది



తాగునీటి పథకాల నిర్వహణకు అధికార పార్టీ నాయకులు కొత్తగా నిబంధనలు ప్రవేశ పెట్టించారు. ముందుగా రెండుసార్లు వచ్చిన టెండర్లలో లేని ఈ నిబంధనలు కొత్తగా ఎందుకొచ్చాయి? దీనికి బదులు తెలుగు తమ్ముళ్లకు నామినేషన్‌పై కేటాయించుకోవచ్చుగా?

– వసి రాము, కాంట్రాక్టర్, జామి

సమస్య సురక్షితం... పరిష్కారం శూన్యం...

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల్లో సుమారు 80శాతం పరిష్కారమైనట్టే. కానీ వాస్తవ పరిస్థితి ఇందుకు విరుద్ధం. క్లియర్ చేశామన్న దరఖాస్తుల్లో అధికారులు చూపే పరిష్కారం కేవలం సమాధానమే. ఉదాహరణకు అడంగల్‌లో తప్పులున్నాయని, సరి చేయాలని దరఖాస్తు చేసుకున్న రైతుకు మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సమాధానమిచ్చారు. అధికారుల లెక్కలో ఇప్పుడు ఆ రైతు సమస్య పరిష్కారమైనట్లే. పట్టాదారు పాసుపస్తకాల్లో తప్పుల సవరణ, పుస్తకాలు మార్పు తదితర ఎన్నో సమస్యలకు ఇలాగే సమాధానమిచ్చి ఇప్పుడు అంతా అయిపోయినట్లు చూపుతున్నారు. కానీ రైతుల సమస్యలు అలాగే ఉన్నాయి. అవగాహన లేక, అధికారుల చేయి తడపలేక, కార్యాలయాల చుట్టూ తిరగలేక రైతులు చేతులెత్తేశారు. దీంతో అధికారులు ఇప్పుడు పరిష్కారమయ్యాయని చెబుతున్న సమస్యలు అలాగే ఉన్నాయి.

అకారణంగా తిరస్కారం

ఈ కార్యక్రమంలో వచ్చిన చాలా దరఖాస్తులు తిరస్కరించడం వల్ల సమస్యలు అలాగే ఉండిపోయాయి. ఇందుకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. కాసులకు కక్కుర్తి పడి, విచారణ చేసే సమయం లేక రెవెన్యూ అధికారులు చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచుతున్నారు.

వీటిని పరిష్కరించాలని అధికారులు ఒత్తిడి చేయడంతో ఏదో ఒక కారణం చూపి తిరస్కరించడం పరపాటిగా మారింది. దీనిపై కలెక్టర్, జేసీ గతంలో తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన సందర్భమూ ఉంది. ఇదిలా ఉండగా గ్రామపురోణీలు క్రమబద్ధీకరణ, రీసర్వే వంటి పనులు ప్రభుత్వ పరిధిలో ఉండటం, ప్రభుత్వం పెద్దగా దృష్టి సారించకపోవడంతో కొన్ని దరఖాస్తులు తిరస్కరించేస్తున్నారు. ఫలితంగా మీఇంటికి మీభూమి కార్యక్రమం పెట్టినా రైతుల సమస్యలు అలాగే ఉంటున్నాయన్నది వారి వాదన.

ఇప్పటికీ సక్రమంగా లేని రికార్డులు

మీ ఇంటికి మీభూమి కార్యక్రమం రెండు విడతలు చేపట్టినా ఇప్పటికి సుమారు 30శాతం అడంగల్, 1బి రికార్డులు తప్పుల తడకలుగా ఉన్నాయి. భూమి ఒకరి పేరున ఉంటే అనుభవదారులు మరొకరు ఉన్నారు. పాసుపుస్తకాలు, ఇతర రికార్డుల్లో లోపాలు అలాగే ఉన్నాయి.

ఈ నేపథ్యంలో గ్రీవెన్స్‌సెల్‌కు దరఖాస్తులు భారీగా వస్తుండడంతో కలెక్టర్ వివేక్‌యాదవ్ స్పందించి ప్రత్యేకంగా జిల్లాలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం చేపట్టారు. ఇందులోనూ రైతులు భారీగా దరఖాస్తులు చేసుకోవడం చూస్తే ఏ మేరకు సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయో, రికార్డుల్లో ఏమేరకు తప్పులున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇందులో అడంగల్లో తప్పుల సవరణకే 1291 అర్జీలురాగా పట్టాదారుపాసుపుస్తకాల మార్పునకు 686 రావడం గమనార్హం. మరి ఈ సదస్సుల్లోనైనా పరిష్కారమవుతాయో లేదో చూడాలి.

లెక్కలేనన్ని రెవెన్యూ సమస్యలు



విజయనగరం జిల్లాలో ఎక్కడా లేనంతగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయి. ప్రతివారం గ్రీవెన్స్‌సెల్‌కు అధికంగా రెవెన్యూ పరమైన సమస్యలే వస్తున్నాయి. అందుకే రెవెన్యూ సమస్యలు కొంతయినా పరిష్కరించడానికి జిల్లాలో ప్రత్యేకంగా రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం చేపడుతున్నాం.

– వివేక్‌యాదవ్, జిల్లా కలెక్టర్

మూడు రోజుల్లో రూ.మూడు కోట్లు!

మొదటి పేజీ తరువాయి

జిల్లా వాసులపై10 కోట్ల రూపాయల భారం పడునుంది.

భారీగా పెరిగిన ఆస్తుల విలువ

గజంపై రూ. 200 నుంచి రూ. 3000 వరకు ధర పెరిగింది. జిల్లా కేంద్రంలో గజం ధర్రపై 10 శాతం వరకు ధర పెరిగింది. రింగ్‌రోడ్డు, ఎంజీ రోడ్ తదితర ప్రాంతాల్లో గజం ధర రూ. 33 వేలు ఉంటే రూ. 36 వేల వరకు ధర పెరిగింది. మండలంలోని మరిచర్ల, బియ్యాలపేట, నారాయణపురం, దుప్పాడ, సారిక, గొల్లలపేట తదితర ప్రాంతాల్లో గజం ధర్రపై 10శాతం వరకు ధర నిర్ణయించారు. పార్వతీపురం, సాలూరు, బొబ్బిలి ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో భోగాపురం మండలం మినహా మిగతా పూసపాటిరేగ, డెంకాడ మండలాల్లో తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు పరిధిలోని గ్రామాలను మినహాయించి మిగతా గ్రామాల్లో భూముల విలువలు 10 శాతం పెంచారు.

మూడు రోజుల్లో 13 వందలకు పైగా రిజిస్ట్రేషన్లు

జిల్లాలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో శుక్ర, శని, సోమవారం మూడు రోజుల్లో 13 వందలకు పైగా స్థిరాస్తులకు రిజిస్ట్రేషన్లు జరిగినట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ తెలిపారు. సుమారు రూ. మూడు కోట్ల వరకు ఆదాయం లభించవచ్చన్నారు. సోమవారం రాత్రి వరకు రిజిస్ట్రేషన్లు జరగడంతో మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉంది.

మృత్యువుకు తలొగ్గిన శ్రీహర్ష

❖ తల్లి కిడ్నీ ఇచ్చినా దక్కని ఫలితం
❖ తీవ్ర రక్తస్రావమై కుమారుడి మృతి
❖ ఆస్పత్రిలోనే ఉన్న తల్లి
❖ విషయం చెప్పని కుటుంబ సభ్యులు, బంధువులు

శృంగవరపుకోట రూరల్: తల్లి కిడ్నీ అమర్చిన రెండు రోజుల్లోనే కుమారుడు మృతి చెందిన విషాధకర సంఘటన ఎస్.కోట మండలం, తలారి పంచాయతీ శివారు ఉసిరి గ్రామంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి మృతుని తండ్రి, బంధువులు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. ఉసిరి గ్రామానికి చెందిన కుప్పిలి రవిప్రకాష్, శ్రీలక్ష్మి దంపతులకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. వీరిలో కుమారుడు కుప్పిలి సాయి శ్రీహర్ష (22) పుట్టుకతో మూగ, చెవుడుతో బాధపడుతున్నాడు. తల్లిదండ్రుల సహకారంతో శ్రీహర్ష ఇంటర్‌తో పాటు ఐటీఐ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. అంతా సాఫీగా సాగిపోతుందనుకుంటున్న సమయంలో విధికి శ్రీహర్షపై కన్నుకుట్టింది. ఈ ఏడాది మార్చి నెలాఖరులో జ్వరంభారిన పడ్డాడు. ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో ఇంటికి చేరుకున్నాడు. జ్వరంతో బాధపడుతున్న కుమారుడిని తల్లిదండ్రులు విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా, రెండు కిడ్నీలు పాడైనట్లు వైద్యులు తెలిపారు.

అడ్డంకిగా మారిన పేదరికం

కుమారుడికి రెండు కిడ్నీలు పాడవ్వడంతో తల్లిదండ్రులు అష్టకష్టాలు పడుతూ ఆస్పత్రుల చుట్టూ తిప్పారు. తండ్రి సిమెంట్ దుకాణంలో గుమాస్తాగా పనిచేస్తున్నప్పటికీ, శ్రీహర్షను బతికించుకునేందుకు సుమారు ఆరు లక్షల వరకు ఖర్చు చేశారు. ఈ పరిస్థితుల్లో విశాఖ కేజీహెచ్ వైద్యులు రెండు కిడ్నీలు పాడైన శ్రీహర్షను పరీక్షించి తల్లి కిడ్నీ అమర్చితే బతికే అవకాశాలు ఉన్నాయని చెప్పడంతో కిడ్నీ ఇచ్చే ఒదుకు తల్లి శ్రీలక్ష్మి ముందుకు వచ్చింది. దీంతో ఈ నెల 28న వైద్యులు శస్త్ర చికిత్స చేసి శ్రీహర్షకు తల్లి కిడ్నీని అమర్చారు. అయితే అదేరోజు రాత్రి పది గంటలకు కిడ్నీ దగ్గర తీవ్ర రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమంగా మారింది. చివర ఆదివారం సాయంత్రం శ్రీహర్ష కన్నుమూశాడు.

తల్లికి తెలియని విషయం

తన కిడ్నీతో కుమారుడు ఆరోగ్యంగా ఉంటాడనుకున్న తల్లి శ్రీలక్ష్మికి అసలు విషయం తెలియదు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. కుమారుడు మృతి చెందిన విషయం తెలిస్తే తన భార్య తనక దక్కదని భర్త రవిప్రకాష్ రోదిస్తున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు శ్రీహర్ష మృతి వార్త తల్లి శ్రీలక్ష్మికి తెలియజేయలేదు.


శ్రీహర్షతో తల్లిదండ్రులు రవిప్రకాష్, శ్రీలక్ష్మి(ఫైల్)
శ్రీహర్ష మృతదేహం

ఆదుకుంటా : ఎమ్మెల్యే లలితకుమారి

కిడ్నీ వ్యాధితో మృతి చెందిన శ్రీహర్ష కుటుంబాన్ని ఆదుకుంటానని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. తల్లి కిడ్నీ ఇచ్చిన తర్వాత కూడా శ్రీహర్ష మృతి చెందడం బాధాకరమన్నారు. ఎంపీపీ రెడ్డి వెంకన్న, ఆలుగుబిల్లి ఎంపీటీసీ సభ్యుడు రాయవరపు చంద్రశేఖర్, జాగరం ఎంపీటీసీ సభ్యుడు పైడిబాబు, తదితరులు శ్రీహర్ష మృతదేహాన్ని సందర్శించి ఆయన తండ్రి రవిప్రకాష్, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు.

నదిలో పడి వ్యక్తి మృతి..


షేక్ ఇషాక్ మృతదేహం

గజపతినగరం రూరల్: చంపావతి నదిలో పడి ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని పురిటిపెంట న్యూ కాలనీకి చెందిన షేక్ ఇషాక్ (45) అనే వ్యక్తి కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్తుండగా, ప్రమాదవశాత్తూ నదిలో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై పి. వరప్రసాద్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం కోసం గజపతినగరం ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య బేగమ్ ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలునుంచి జారిపడి ఒకరు..


మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి

జామి: భీమసింగి వంతెన సమీపంలో రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే హెచ్‌సీ యు.రమేష్ అందించిన సమచారం ప్రకారం.. మృతుడి వయసు సుమారు 38 సంవత్సరాలు ఉంటుంది. వైలెట్ కలర్ గీతలు కలిగిన చొక్కా, బ్లూ జీన్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం విజయనగరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వివరాలు తెలిసిన వారు తమను సంప్రదించాలని హెచ్‌సీ కోరారు.

నిద్రలోనే యువకుడు..


మృతుడు రాజు (ఫైల్)

పార్వతీపురం టౌన్: పట్టణానికి చెందిన కొల్ల రాజు (30) నిద్రలోనే కన్నుమూశాడు. మృతుడు కొత్తవలస ఎస్‌వీడీ కళాశాల సమీపంలో మీసేవ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. ఆదివారం రాత్రి పడుకున్న కుమారుడు సోమవారం ఉదయం ఎనిమిది గంటలైనా లేవకపోయేసరికి అనుమానం వచ్చిన తల్లి అతడ్ని తట్టిలేపింది. అయితే ఎటువంటి చలనం లేకపోయేసరికి స్థానికుల సహకారంతో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించింది. వైద్యులు పరీక్షించి పల్స్ డౌన్ అవ్వడం వల్ల రాజు చనిపోయినట్లు చెప్పారు. ఆదుకుంటాడనుకున్న కుమారుడు చనిపోవడంతో తల్లి బోరున విలపించింది. ఎలాంటి వ్యసనాలూ లేకపోయినా తన కుమారుడ్ని భగవంతుడు అర్థంతరంగా తీసుకెళ్లిపోయాడని రోదిస్తున్న తల్లిని ఆపతరడం ఎవ్వరి తరమూ కాలేదు.

బైక్ బోల్తా పడి యువకుడి మృతి

లక్కవరపుకోట: అరుకు–విశాఖ రోడ్డులో లక్కవరపుకోట జంక్షన్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో జి. అప్పలరాజు (26) మృతి చెందగా, మరొక వ్యక్తి గోపి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు, ఎస్సై ఎం. శ్రీనివాస్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అప్పలరాజు, గోపి ఇద్దరూ ఎస్‌కోటలోని ఈత వీధికి చెందిన వారు. వృత్తిరిత్యా పెయింటర్స్ కావడంతో కొత్తవలస మండలం వియ్యంపేట దగ్గర పనిచేసుకుని సోమవారం మధ్యాహ్నం స్వగ్రామానికి బైక్‌పై వస్తుండగా, లక్కవరపుకోట జంక్షన్ సమీపంలోకి వచ్చే సరికి బైక్ అదుపు తప్పి పడిపోయింది. దీంతో అప్పలరాజు తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే కన్నుమూశాడు. తీవ్రగాయాలపాలైన గోపిని ఎస్.కోట ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషయమంగా ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం గోపిని విశాఖపట్నం తరలించారు. మృతుడు అప్పలరాజుకు రెండు నెలల కిందటే వివాహం జరిగింది. ప్రమాద వార్త తెలుసుకున్న ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రుడ్ని తరలించేందుకు అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో పోలీస్ జీప్‌లో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిడుగు పడి గేదె మృతి

కొత్తవలస: పిడుగు పాటుకు గేదె మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతిరావు, స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళపాలెం పంచాయతీ లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన పొలమరశెట్టి అప్పారావు పొలంలో పిడుగు పడడంతో అక్కడే ఉన్న పాడి గేదె మృతి చెందింది. గేదె విలువ సుమారు 50 వేల రూపాయలు ఉంటుందని బాధిత రైతు వాపోతున్నాడు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

విజయనగరం టౌన్: మనస్తాపంతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణ శివారు దుప్పాడలో చోటుచేసుకుంది. గ్రామ శివారులో ఉన్న నేలబావిలో సోమవారం మృతదేహం బయటపడడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వన్‌టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వివరాలిలా ఉన్నాయి. దుప్పాడ గ్రామానికి చెందిన చెల్లూరు గవరరాజు (26) మద్యానికి బానిసవ్వడంతో పాటు ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డాడు. గవరరాజు కరకవలస వద్దనున్న ఆటో షెడ్‌లో పనిచేస్తున్నాడు. యజమని ద్విచక్రవాహనంతో పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో యజమాని ఏమంటాడో అని మదనపడుతూనే ఉన్నాడు. ఈక్రమంలో ఈ నెల 28న పనికి వెళ్తానని చెప్పి వెళ్లిన గవరరాజు నేలబావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నాలుగురోజులు కావడంతో శరీరం మొత్తం ఉబ్బిపోయి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేంద్రాస్పత్రి తరలించారు. వన్‌టౌన్ అవుట్ పోస్ట్ ఎస్సై బి.లక్ష్మణరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.


నేలబావిలో గవరరాజు మృతదేహం

హత్యకేసులో ఒకరి అరెస్ట్

సాలూరు:

హత్య కేసుకు సంబంధించి ఒకరిని అరెస్ట్ చేసినట్లు సీఐ జి. సంజీవరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిందితుడ్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని మరిపల్లి గ్రామానికి చెందిన కోండ్రు సింహాచలం, ఆల్తి సింహాచలం (గృహిణి) మధ్య పొలంగట్ల వివాదం గడచిన ఐదేళ్లుగా ఉందన్నారు. ఈనేపథ్యంలో ఈనెల 29న ఆల్తి సింహాచలం, కూలి బుచ్చినాయుడు పొలం పనులు చేస్తుండగా కోండ్రు సింహాచలం వచ్చి తగాదా పడ్డాడని తెలిపారు. దీంతో బుచ్చినాయుడు వచ్చి సర్దిచెబుతుండగా, సహనం కోల్పోయిన కోండ్రు సింహాచలం గడ్డపారతో బుచ్చినాయుడిపై దాడిచేయడంతో అక్కడిక్కడే మృతి చెందాడన్నారు. నిందితుడ్ని మంగళవారం కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు సీఐ తెలిపారు. .

వ్యవసాయ రుణాలు వేగవంతం

❖ కలెక్టర్ వివేక్‌యాదవ్



సమావేశంలో పాల్గొన్న బ్యాంకర్లు, అధికారులు

విజయనగరం గంటస్తంభం: పంట రుణాల మంజూరు వేగవంతం చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు రూ.487 కోట్ల పంట రుణాలు మాత్రమే మంజూరు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలు ఉన్నాయని బ్యాంకు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, మీభూమి వెబ్‌సైట్‌లో 1బీ అడంగల్ ఆధారంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈసందర్భంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, లోపాలను గుర్తించి నివేదిక అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో వ్యవసాయశాఖ జేడీ లీలావతి, ఎల్‌డీఎం గురవయ్య, డ్వామా పీడీ రామచంద్రరావు, కేఆర్సీ ఎస్డీసీ శ్రీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువిరోధాలు. శ్రమాధిక్యం. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలు గందరగోళంగా ఉంటాయి.

వృషభం: పలుకుబడి పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తు, వస్త్రలాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.



మిథునం: మిత్రులతో సఖ్యత. విందువినోదాలు. ఆలయాలు సందర్శిస్తారు. పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ పెరుగుతుంది. పనుల్లో ఆటంకాలు. అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

సింహం: మిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. పనులు వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి లాభాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో పురోగతి.

తుల: రుణాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. బంధువర్గంతో విభేదాలు. ఆలోచనలు కలసిరావు. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వాహనసౌఖ్యం. ఉత్సాహంగా పనులు పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: మిత్రులతో అకారణంగా విరోధాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

మకరం: పరిచయాలు పెరుగుతాయి. ఆశయాలు నెరవేరతాయి. ఆకస్మిక ధనలాభం. బంధువుల తోడ్పాటు లభిస్తుంది. పనులు సకాలంలో పూర్తి. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

కుంభం: ఉద్యోగయోగం. కీలక నిర్ణయాలు. వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. దైవదర్శనాలు. రుణఒత్తిడులు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

మీనం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

విజయనగరం రైల్వే స్టేషన్ గుండా ప్రయాణించు అప్ రైళ్ల వివరాలు

రైలు నెం.	రైలుపేరు	రాకః	పోకః
12843	పూరి –అహ్మదాబాద్, బుధ,శుక్ర,శని,ఆది	00.15	00.40
18645	హౌరా–హైదరాబాద్, ఈస్టుకోస్టు, ఎక్స్‌ప్రెస్	02.35	02.40
18447	భువనేశ్వర్– జగదల్‌పూర్ ఎక్స్‌ప్రెస్	02.15	02.40
18517	కోర్బా–విశాఖపట్నం, రోజూ,	05–35	05–40
13351	దన్‌బాద్–అలప్పీ, బోకారో ఎక్స్‌ప్రెస్, రోజూ	07–35	07–40
12889	టాటా–యశ్వంత్‌పూర్, సూపర్‌పాస్టు ఎక్స్‌ప్రెస్, శనివారం	08.25	08.30
12835	హటియా –యశ్వంత్‌పూర్, సూపర్‌పాస్టు, బుధ,సోమ,	08.25	08.30
12863	హౌరా–యశ్వంత్‌పూర్, సూపర్‌పాస్టు, (వయాతిరుపతి) రోజూ	09.10	09.15
18463	భువనేశ్వర్–బెంగుళూర్, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్,	11.25	11.30
18047	హౌరా–వాస్కోడిగామా, మంగళ,బుధ,శుక్ర, ఆది	11.35	11.37
12254	బగల్‌పూర్–యశ్వంత్‌పూర్ గురు	11–35	11–37
12839	హౌరా– చెన్నై, సూపర్‌పాస్టు మేల్, రోజూ ,	12.40	12–45
18411	భువనేశ్వర్–విశాఖపట్నం, ఇంటర్‌సిటి,	13.40	13.45
22644	పాట్నా– ఎర్నాకులాం, ఎక్స్‌ప్రెస్,శుక్ర, శని	12.55	13.00
12845	భువనేశ్వర్–యశ్వంత్‌పూర్, సూపర్‌పాస్ట్, ఆది,	13.00	13.05
15228	ముజాఫర్‌పూర్– యశ్వంత్‌పూర్, ఎక్స్‌ప్రెస్,మంగళ	12.55	13.00
12660	షాలీమార్–నాగర్‌కొయిల్, సూపర్‌పాస్ట్,ఎక్స్‌ప్రెస్,గురు	12.55	13.00
12516	గౌహతి– తిరువనంతపురం, సూపర్‌పాస్ట్,ఎక్స్‌ప్రెస్, గురు	13.55	14.00
12508	గౌహతి–ఎర్నాకలం, సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్, శని,	13.55	14.00
12510	గౌహతి–బెంగుళూరు, సూపర్‌పాస్ట్, సోమ, మంగళ, బుధ	13.55	14.00
12514	గౌహతి–సికింద్రాబాదు, సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్, శుక్ర	13.55	14.00
15902	న్యూడిబ్రిఘర్– బెంగుళూరు	13.55	14.00
17015	భువనేశ్వర్–సికింద్రాబాదు,విశాఖ ఎక్స్‌ప్రెస్,రోజు	14.45	14.50
18401	పూరి– ఓఖా ద్వారకా ఎక్స్‌ప్రెస్, ఆదివారం	15.50	15.55
12808	నిజాముద్దీన్–విశాఖపట్నం, సమతా,సోమ,గురు తప్ప	17.00	17.05
18496	భువనేశ్వర్ –రామేశ్వరమ్, ఎక్స్‌ప్రెస్, శుక్ర	17.35	17.40
18309	సంబల్‌పూర్– నిజాంబాద్, ఆది,సోమ, శుక్ర	17.15	17.20
12898	భువనేశ్వర్ –పాండిచ్చేరీ, సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్, మంగళ	17.35	17.40
12830	భువనేశ్వర్–చెన్నై, సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్, గురు	17.35	17.40
12703	హౌరా– సికింద్రాబాదు, ఫలక్‌నామా సూపర్‌పాస్ట్, రోజు	20.00	20.05
17479	పూరి– తిరుపతి, ఎక్స్‌ప్రెస్, సోమ, బుధ, గురు, శుక్ర, ఆది	21.30	21.35
17481	బిలాస్‌పూర్– తిరుపతి మంగళ, శని	21.30	21.35
11020	భువనేశ్వర్– ముంబాయి	21.10	21.15

ప్యాసింజర్ అప్ ట్రైన్స్ వివరాలు

57272	రాయగడ – విజయవాడ	0 6.25	06.30
58503	రాయగడ –విశాఖపట్టణం	07.50	07.55
58525	పలాస – విశాఖపట్టణం	01.25	01.30
58529	దుర్గ – విశాఖ	10.05	10.15
67293	పలాస –విశాఖ (మెము)	03.40	03.45
58537	కోరాపుట్ – విశాఖ	01.10	01.15
58527	రాయపూర్ – విశాఖ	07.15	07.25
67291	విజయనగరం – విశాఖ		06.15
78533	పలాస – విజయనగరం		07.45
78531–	విజయనగరం – విశాఖ		08–15
58505–	గుణుపూర్ – విశాఖ	17.55	18–00

డౌన్ ట్రైన్స్ వివరాలు

58506	విశాఖ – గుణుపూర్	06–52	06–57
58538	విశాఖ–కోరాపుట్	08.15	08.20
67294	విశాఖ–పలాస మెము	09.20	09.25
57271	విజయవాడ – రాయగడ	11.05	11.10
58526	విశాఖ –పలాస –	13–20	13.25
58504	విశాఖ –రాయగడ	18–20	18–25
67292	విశాఖ – విజయనగరం	19–20	......
78532	విశాఖ – విజయనగరం	20.00	......
78534	విజయనగరం –పలాస	20.30	
58530	విశాఖ – దుర్గ్	23–15	23–30
58528	విశాఖ– రాయపూర్	04.25	04.40

రామతీర్థం సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి.

– నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
35.1 °	25.5 °

నేడు : చిరుజల్లులు పడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం ఆనందంగా, మధ్యాహ్నం వేడిగా ఉండవచ్చు. గరిష్టం 34డి. కనిష్టం: 25డి.

రేపు : కొద్దిపాటి చినుకులు పడవచ్చు. ఆకాశం మేఘావృతమై మంచు కురవొచ్చు. ఉదయం హాయిగా, మధ్యాహ్నం వేడిగా ఉండవచ్చు. గరిష్టం 33 డి. కనిష్టం: 25డి.

గురువారం: సన్నగా మంచుకురవొచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం వేడిగా, మధ్యాహ్నం ఉక్కపోతగా ఉండవచ్చు. గరిష్టం: 32డి. కనిష్టం:26డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
సాయి ఆస్పత్రి	944193650
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 65	రూ. 100	రూ. 110

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	318–00
విజయనగరం	322–00
శ్రీకాకుళం	322–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24సి. 10గ్రా)	29,200
బంగారం (22సి. 10గ్రా)	27,300
వెండి కిలో	39,900

మీకోసం...

28 నుంచి స్పెషల్ డ్రైవ్ పరీక్షలు

ఏయూక్యాంపస్ (విశాఖతూర్పు): ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో స్పెషల్ డ్రైవ్ పరీక్షలను ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎన్.హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏయూ అవు ట్ గేట్ వద్దనున్న ఎంబీఏ అనెక్చర్ భవనంలో పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఏయూ వెబ్‌సైట్ www. aucoe. info లో కోర్సుల వారీగా పరీక్షల తేదీలు, సమయాలు ఉంచడం జరుగుతుందన్నారు. హాల్‌టికెట్లను ఏయూ పరీక్షల విభాగంలో పరీక్ష తేదీకి మూడు రోజుల ముందునుంచి పొందవచ్చన్నారు.

గౌవర వేతనం విడుదల

విజయనగరం గంటస్తంభం: జిల్లాలో పని చేస్తున్న సాక్షరభారత్ మండల, గ్రామ సమన్వయకర్తలకు గౌరవ వేతనం కింద 1,40,97,000 రూపాయలు విడుదలయ్యాయని కలెక్టర్ వివేక్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపా ు. 34 మంది మండల సమన్వయకర్తలు, 1677 మంది గ్రామ సమన్వయకర్తలుగా పని చేస్తున్నారని, వీరికి జనవరి నుంచి ఏప్రిల్ నెల వరకు నాలుగు నెలల గౌరవ వేతనం విడుదలైందని పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న మరుగుదొడ్ల నిర్మాణం, వనం–మనం కార్యక్రమాల్లో వీరు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం వేచి ఉండే భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు.
రూ.50 గదులు – ఖాళీ లేవు.
రూ.100 గదులు,రూ.500 గదులు – ఖాళీ లేవు.

ఆర్జిత సేవల వివరాలు:

సహస్ర దీపాలంకరణ సేవ, వసంతోత్సవం,
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు.

మంగళవారం ప్రత్యేక సేవ:
అష్టదళపాదపద్మారాధన

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్‌స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	స్క్రీన్‌ప్లే
మ.12.30	న్యూస్ ఫీచర్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.30	క్రైమ్ స్టోరీ
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పృథ్వీనారాయణ
ఉ.09.30 కె.డి. నం.1
మ.12.00 శ్రీరామచంద్రులు
మ.03.00 ఆయుధం
సా.06.00 ఘరానా మొగుడు
రా.09.00 ఆటోనగర్ సూర్య



స్టార్ గోల్డ్
ఉ.10.20 సనమ్ రే
మ.01.00 బాడీగార్డ్
మ.03.50 బడేమియా ఛోటేమియా
సా.06.55 మార్ మిటేంగే
రా.09.50 బజ్‌రంగీ భాయ్‌జాన్




హెచ్‌బీవో
మ.11.40 గ్రీస్
మ.01.39 కుంగ్‌ఫూ పాండా
మ.03.15 షావోలిన్ సాకర్
సా.05.00 జాస్ 2
రా.09.00 బ్యాట్‌మ్యాన్ వర్సస్ సూపర్‌మ్యాన్



స్టార్ మూవీస్
మ.01.06 ద లయన్ కింగ్
మ.02.53 ద ఇన్‌క్రెడిబుల్స్
రా.07.08 బాబిలోన్ ఎ.డి.
రా.09.00 బేబీస్ డేఔట్
రా.11.04 కమెండో



మా మూవీస్
ఉ.09.00 చంద్రలేఖ
మ.12.00 ధైర్యం
మ.03.00 కేరింత
సా.06.00 సూర్యవర్సస్ సూర్య
రా.09.00 143 ఐ మిస్ యు



జీ సినిమా
మ.12.10 హమారా దిల్ ఆప్‌కే పాస్ హై
మ.03.12 యమ్‌లోక్
సా.06.00 మైదాన్ ఇ జంగ్
రా.09.00 ఎన్‌కౌంటర్ శంకర్

- ఇరుకు గదుల్లో అందని వైద్యసేవలు
- ఇబ్బంది పడుతున్న ఏఎన్‌ఎంలు, ప్రజలు

అద్దె కొంపల్లో ఆరోగ్య ఉపకేంద్రాలు

విజయనగరం రూరల్:

గ్రామీణ ప్రాంత ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించడంలో ఆరోగ్య ఉప కేంద్రాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. అయితే ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఉపకేంద్రాలు సొంతభవనాలకు నోచుకోకపోవడంతో అటు సిబ్బంది ఇటు ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఏఎన్‌ఎంలు అద్దె ఇళ్లు తీసుకుని అరకొరగానే వైద్యసేవలు అందించాల్సి వస్తోంది. మండలంలోని రాకోడు పీహెచ్‌సీ పరిధిలో 14 ఆరోగ్య ఉపకేంద్రాలున్నాయి. వీటిలో జొన్నవలస గ్రామం మినహా 13 సబ్‌సెంటర్లకు సొంత భవనాలు లేవు. 14 ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా మండల, మున్సిపాలిటీ పరిధిలోని 40 గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించాల్సి ఉంది. జొన్నవలస ఆరోగ్య ఉప కేంద్రానికి సొంత భవనం ఉన్నా విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఏఎన్‌ఎం వేరే అద్దె ఇల్లు తీసుకుని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వారానికోసారి ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే కొద్ది రోజులుగా ఉపకేంద్ర భవనం చుట్టూ పిచ్చిమొక్కలు మొలవడం,పారిశుద్ధ్యం క్షీణించడంతో వినియోగానికి దూరంగా ఉంది.

శిథిలావస్థలో..

కోరుకొండలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రం భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో అక్కడ కూడా అద్దె గదిలోనే కేంద్రం నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు సమకూర్చాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నా వీటి ఏర్పాటుకు ప్రభుత్వం స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనివ్వాల్సిన ప్రభుత్వం కనీసం భవనాలు మంజూరు చేయకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆరోగ్య ఉపకేంద్రం భవనం అద్దె కోసం ప్రభుత్వం రూ. 500 చెల్లిస్తుంది. అయితే ఇది ఏమాత్రం సరిపోవడం లేదని ఏఎన్‌ఎంలు చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే డబ్బులకు కనీసం పూరిపాక కూడా అద్దెకు ఇవ్వడం లేదని వాపోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో సొంత డబ్బులు వేసి మరీ భవనాన్ని అద్దెకు తీసుకుంటున్నారు. 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు సొంత భవనాలు లేక అద్దె కొంపల్లోనే నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. రాకోడు పీహెచ్‌సీ వైద్యాధికారి పావని తెలిపారు.



మూలకు చేరిన మోటారు

పాతబడిన జొన్నవలస ఆరోగ్య ఉప కేంద్రం

ఇరుకు గదులు

అద్దె భవనాలు ఇరుకుగా ఉండడంతో వైద్య సేవలు అరకొరగానే అందుతున్నాయి. కనీసం రోగులు, సిబ్బంది ఉండడానికి సరిపడా స్థలం ఉండడం లేదు. అత్యవసర సమయాల్లో చాలామంది రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రజారోగ్యంపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వ పెద్దలు ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు మంజూరు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బార్‌ను తొలగించండి..



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

విజయనగరం పూల్‌బాగ్: ఉడా కాలనీలోని కవితా బార్ అండ్ రెస్టారెంట్‌ను తక్షణమే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్యాన్ని దశల వారీగా నియంత్రిస్తానని చెప్పిన చంద్రబాబు నేడు మాట మార్చి నూతన మద్యం పాలసీ విధానం అమల్లోకి తేవడం బాధాకరమన్నారు. వెంటనే దుకాణాన్ని ఎత్తివేయకపోతే ఆందోళనను ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బాయి రమణమ్మ, కాలనీవాసులు చిరంజీవిరావు, కోటేశ్వరరావు, అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించండి'



ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను కలెక్టర్‌కు వివరిస్తున్న నాయకులు

విజయనగరం మున్సిపాలిటీ: జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ డివిజన్ కన్వీనర్ పాండ్రంకి వెంకటరమణ కోరారు. ఈ మేరకు కలెక్టర్ వివేక్‌యాదవ్‌ను సోమవారం కలిసి ఉద్యోగుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులకు జీతంతో పాటు పీఎఫ్, ఈఎస్సైలు చెల్లించాల్సి ఉన్నా సదరు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. 2014 నుంచి కలెక్టర్ అధ్యక్షతన కొనసాగుతున్న కమిటీ ప్రతి రెండు సంవత్సరాలకొకసారి టెండర్లు మార్చాల్సి ఉన్నా అలా జరగడం లేదని, దీంతో పాత కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నిస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపించి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులున్నారు.

పేదలకు చీరల పంపిణీ

విజయనగరం మున్సిపాలిటీ: శ్రావణమాసం సందర్భంగా పాదాలమ్మ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు సీహెచ్ పైడితల్లి, జమ్ము అప్పన్న మాట్లాడుతూ, భవిష్యత్‌లో కూడా సంఘం తరుపున పలు సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు తోటపల్లి రమణరావు, శోభన్‌బాబు, కె.నాగరాజు, వెంకటరావు, అప్పారావు, ఎల్.మణిబాబు, తదితరులు పాల్గొన్నారు.

4న మాస్టర్ సీవీవీ జయంతి

విజయనగరం టౌన్:

జగద్గురు పీఠం విజయనగరం శాఖ ఆధ్వర్యంలో కంచుపాటి వీరవెంకట స్వామిరావు (సీవీవీ) 149వ జయంతిని ఆగస్టు 4న స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్నట్లు పీఠం ప్రతినిధి యూవీఏఎన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రభాతం, గణపతిపూజ, జి. నరసింగరావుతో ప్రత్యేక కార్యక్రమం, గాజులరేగ బృందంతో సంకీర్తన, సాధకుల అనుభవాలు, మొయిద నారాయణరావు బృందంతో భక్తి సంగీతాలతో పాటు గురు పాదుకా స్తోత్రం చేపడతామని పేర్కొన్నారు. ప్రజలందరూ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

హాస్యం ఉన్నంత వరకు 'అల్లు'ని మరువలేం

- ఘనంగా అల్లు రామలింగయ్య వర్ధంతి

విజయనగరం మున్సిపాలిటీ: తెలుగు చిత్ర పరిశ్రమలో హాస్యం ఉన్నంత వరకు పద్మశ్రీ అల్లు రామలింగయ్యను మరువలేమని తెలుగు భాషా సేవా సంఘ అధ్యక్షుడు ఆర్‌బీ రామానాయుడు అన్నారు. అంజనీపుత్ర బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో అల్లు రామలింగయ్య 13వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అల్లు రామలింగయ్య తాను నవ్వడంతో పాటు ఇతరులను నవ్విస్తూ యావత్ తెలుగు ప్రజానీకాన్ని అలరించారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు గొర్లె మాధవరావు, ఉపాధ్యక్షుడు త్యాడ రామకృష్ణ, కృష్ణారావు, పిడుగు సతీష్, పాల్గొన్నారు.

జిల్లా మెగా ఫ్యామిలీ సేవా సంఘం ఆధ్వర్యంలో..

అల్లూరి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని హయగ్రీవ మున్సిపల్ పాఠశాలతో పాటు కన్యకా పరమేశ్వరి పాఠశాలలో మెగా ఫ్యామిలీ సేవా సంఘ సభ్యులు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు రాంకీ, రంగనాయకులు, రాజు, రాము, చంద్రునాయుడు, గోవింద్, రామారావు, చంటి, తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో అల్లు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ **Direct Degree - B.A, B.Com, B.Sc,** MBA, MCA, M.A, M.Com, M.Sc Com puter Science Courses for Admissi on UGC Recognised Universities. Mob Nos: 9441633313, 8801667773 [S- 615873]

■ **BSC (Agriculture)కి అడ్మిషన్లు జరుగుచు** న్నవి. అడ్మిషన్లు ఉన్న PRO / Consultants సంప్రదించండి : Sri Balaji AG BSC Nellore. Call : 81430 01008, 81430 02008. [N-3609]

■ **ఎయిర్‌లైన్ ఉద్యోగ శిక్షణ ఇవ్వబడును.** వ: 18–23, అ: +2/ డిగ్రీ పాస్/ ఫే యిల్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు గుడ్ లుకింగ్ వారు DSNR, HYD సంప్ర: 7207209061. [H-693129]

PLOTS FOR SALE



■ **బృందావన్‌వ్యాలి PHASE -1,** L.P. No:73/2015 విజయనగరం మెడికల్ కాలేజ్ దగ్గర 36 ఎకరాలలో ఆధునిక వసతులతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్ కలవు. C: 9985656368, 8500120861 [S- 615878]


FOR SALE OR RENT

■ **చీపురుపల్లి రైల్వేస్టేషన్** దగ్గరలో విశాఖపట్నం నుండి పాలకొండ వెళ్ళే ప్రధాన రహదారికి ఆనుకొని చుట్టూ బౌండరీతో సుమారు 35 సెంట్ల విస్తీర్ణంగల 40x100 కొలతలుగల భవనంతో కలదు. కావసినవారు సంప్ర: 8008377888 [S - 615882]

ASTROLOGY

■ శ్రీసాయి విజయదుర్గా జ్యోతిషాలయం (వర్మగారు) జ్యోతిషాలయం. వాస్తు సాముద్రికము, సంఖ్యాశాస్త్రం ద్వారా మీ సంపూర్ణ భవిష్యత్ చెప్పగల గొప్ప ప్రతిభా వంతులు. విద్యా, ఉద్యోగం, వివాహం, సంతానం, వాస్తు మొదలగు దోషాలకు నివారణోపాయంకలదు. మీ జాతక పేరురిత్యా లక్కిరత్నాలు చెప్పగలరు. KLK రెసిడెన్సీ, 201, పాల్‌నగర్, 7వలైన్, VZM. 9848756941, 9701816658 [S - 615921]

WEIGHT LOSS



■ **5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG** ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14109]

Wanted

■ మన **VZM** లో పర్మినెంట్ ఉద్యోగులుగా అక్షర నిజంలో పనిచేయుటకు ఉత్సాహవంతమైన యువ కులు కావలెను. Age: 25, Q: ఇంటర్, బైక్ తప్పనిసరి. జీ:10to15వేలు. 99669 60192 [S - 615920]

■ మీ సొంతజిల్లా, మండలాలలో **BMగా జాబ్‌కై 10th** to డిగ్రీ గల స్త్రీ/పు కావలెను. జీ: 7500 నుండి 15000.ఫోన్‌నెం/మీపూర్తి అడ్రస్ SMS చేయండి సర్టిఫికేట్+2వీలర్ కలదు. 85000 59729 [S - 615923]

■ **Wanted Faculty to** teach Arithmetic, Reasoning, GK, GS & English for Banks & SSC Competitive exams. Cont: 9949003295, 8977891052 [S - 615886]

■ ప్రముఖ **DS MAX** కం॥లో (15–20,000/-) 180 మంది యువకులకు వెంటనే నియామకం. అ : MBA, MCA, P.G, డిగ్రీ, Dip, ITI, ఇంటర్, 10th. వ : 26 సం॥లోపు. ఫోన్ :95730 02016, 0891- 6569111. [V- 331]

■ **10th, ఇంటర్, డిగ్రీ చదివిన 30 సం॥ లోపు** యువకులు వైజాగ్‌లో ప్రారంభించిన మా కంపెనీలో జాబ్ చేయుటకు కావలెను. శాలరి+బస్‌పాస్+ఫ్రీ రూం కలదు. ఇంటర్వ్యూలు వైజాగ్‌లో. ఫోన్: 90008 18642 [V- 5772]

■ **Hyd. లో 5 Star Hotels & ఫిలిం ఫంక్షన్ హాల్స్ లో** క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్&హెల్పర్స్, సె॥గార్డ్స్, సూ॥ వైజర్స్ కావలెను. జీ: 10,500-13,000/- రూం+మీల్స్‌ఫ్రీ.ఫోన్:8187842675,7670868049. [H-618848]

■ **ఇంటిపని, వంటపని, పిల్లలను చూసుకొనుటకు** ఆడవారు కావలెను. హిందీ మాట్లాడు వారికి ప్రాధా న్యత. జీ:10-15వేలు. భోజనం+ వసతి. H.No. MIG 225,లింగంపల్లి,Hyd.8639669200, 9182662312. [H-693509]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట



సాగులో ఉన్న జీలుగు పంట

జీలుగుతో లాభాలెన్నో

- చౌడు తగ్గుతుంది
- దిగుబడి పెరుగుతుంది

విజయనగరం ఫోర్ట్: పంటల దిగుబడి భూమిలో ఉండే సేంద్రియ కర్బనంపై ఆధారపడి ఉంటుంది. జిల్లాలో జిల్లాలో అధిక శాతం భూముల్లో సేంద్రీయ కర్బన శాతం తక్కువగా ఉంది. దీన్ని తప్పకుండా ఒక శాతాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు ఎ.నాగభూషణరావు తెలిపారు. ఈ మేరకు ఆయన జీలుగు సాగు చేసే విధానం, దాని వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు.

సేంద్రీయ కర్బనంతో దిగుబడి సాధ్యం..

భూమిలో సేంద్రీయ కర్బనాన్ని ఒక శాతం పెంచినప్పుడే పంటల దిగుబడి పెరుగుతుంది. జిల్లాలో 30 శాతం భూములు చౌడుగా మారిపోయాయి. ముఖ్యంగా వరి పొలాలు చౌడు బారి పోయాయి. సేంద్రీయ కర్బన శాతాన్ని పెంచి, చౌడు తగ్గించాలంటే జీలుగు వేసుకోవాలి. దీని వల్ల ఏ పంటైనా 5 నుంచి 6 బస్తాల దిగుబడి పెరుగుతుంది. రూ.1000 వరకు ఎరువులు ఖర్చు తగ్గుతుంది. కలుపు బెడద ఉండదు. చౌడును చాలా వరకు తగ్గిస్తుంది.

45 రోజుల తర్వాత జీలుగును కలియదున్నాలి..

రైతులు చాలా మంది జీలుగు విత్తనాలు వేసిన తర్వాత వర్షాలు పడకపోతే జీలుగు ముదిరేంత వరకు వదిలేస్తున్నారు. ఇలా ఉంచడం వల్ల జీలుగు తయారు చేసిన యూరియా నిసిస్తుంది. మొక్క కూడా గట్టి పడుతుంది. 45 రోజులకు వర్షాలు పడనట్టు అయితే రోటోవీటర్‌తో 45 రోజుల లోపు కలియదున్నాలి. ఇలా చేయడం వల్ల వానపాములు, పంటకు పనికి వచ్చే శిలింధ్రాలు పెరిగి భూ సారం పెరుగుతుంది. ప్రతీ రెండేళ్లకు ఒకసారి జీలుగు వేసుకుంటే సరిపోతుంది. మే 21 తర్వాత నువ్వు పంట చల్లినట్టు అయితే పచ్చిరొట్ట ఎరువు వేసుకోవాలి. ప్రభుత్వం జీలుగును 50 శాతం రాయితీపై అందిస్తుంది. ప్రతీ మండల వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద జీలుగు లభిస్తుంది.

రసాయన ఎరువులు వేయరాదు..

వరి తర్వాత వేసే మొక్కజొన్న, పెసర పంటలకు కూడ దిగుబడి పెరుగుతోంది. జీలుగు వేళ్లల్లో బుడిపెలు గాల్లో నత్రజని తీసుకుని అక్కడ యూరియాను తయారు చేసుకుంటాయి. నారు పోయడానికి 10 రోజుల ముందు ఎకరానికి 15 కేజీల జీలుగు విత్తనాలు వేసుకోవాలి. విత్తనం వేసిన 45 రోజులకు దమ్ము పట్టాలి. తర్వాత నాట్లు వేసుకోవాలి. దమ్ము పట్టేటప్పుడు సూపర్‌ఫాస్పేట్ 100 కేజీలు వేసుకోవాలి. యూరియా, డీఏపీ, పొటాష్ గానీ వేయరాదు. చిరు పొట్ట దశలో 25 కేజీల యూరియా, 10 కేజీల పొటాష్ వేయాలి. జీలుగు విత్తనాలు వేసిన తర్వాత యూరియా వేస్తే పురుగులు, తెగుళ్ల ఆశిస్తాయి. 45 రోజుల అనంతరం జీలుగు పంట 8 నుంచి 10 టన్నుల ఉత్పత్తిని అందిస్తుంది. ఇది సుమారు 60 కేజీలు యూరియాను అందిస్తుంది.

టీటీడీ ఆధ్యాత్మిక కార్యక్రమాల షెడ్యూల్ విడుదల



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న టీటీడీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్, తదితరులు

విజయనగరం టౌన్: టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ప్రతీ నెలా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల షెడ్యూల్‌ను సోమవారం స్థానిక టీటీడీ కార్యాలయ ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా టీటీడీ ప్రోగ్రాం అసిస్టెంట్ జె.శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి ఐదు వరకు సాలూరు మండలం మామిడిపల్లి రామాలయంలో కుంకుమ పూజలు, ఉపన్యాసం, భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. 7న మెంటాడ కేజీబీలో, 8 నుంచి 12 వరకు పూసపాటిరేగ మండలం పాత కొప్పెర్ల గ్రామంలోని రామాలయంలో, 14న వెంపడాంలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 15 నుంచి 19 వరకు దత్తిరాజేరు మండలం వింధ్యవాసిలో, 21న రామతీర్థంలో, 22 నుంచి 26 వరకు గుర్ల మండలం గుజ్జంగివలస లోని హరిజనవాడ రామాలయంలో పూజలు, 28న డెంకాడ మండలం మోపాడ కేజీబీవీ సంగీతం, ఉపన్యాసం కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. వీటితో పాటు పండితులు కోలా నాగ గంగాధరరావు ఆధ్వర్యంలో పురాణ ప్రవచనాలు జామి, నరవ, మెంటాడ, బొండపల్లి, గజపతినగరం ప్రాంతాల్లో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పివి.నరసింహాచార్యులు, గోపాలాచార్యులు, సూర్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

- వైద్య ఆరోగ్యశాఖ ఆడిషనల్ డైరెక్టర్ గీతాప్రసాదిని



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న గీతాప్రసాదిని

విజయనగరం ఫోర్ట్: అవసరమైన పిల్లలందరికీ మీజిల్ – రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలని వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ గీతా ప్రసాదిని తెలిపారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం వద్ద ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంపై నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యాక్సిన్ వేయిస్తే మీజిల్స్, రూబెల్లా వ్యాధులు రాకుండా పిల్లలను కాపాడొచ్చన్నారు. మీజిల్స్ ప్రాణాంతకమైన వ్యాధి అని తెలిపారు. దీని వల్ల చిన్నారులు న్యూమోనియా, విరోచనాలు, మొదడువాపు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఒక్కోసారి మరణం సంభించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రూబెల్లా వ్యాధి గర్భిణులకు సోకితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ సి.పద్మజ, ఎన్‌హెచ్ఎం డీపీఓ శీతల్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికడదాం

- సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీహరి

విజయనగరం టౌన్: మానవ అక్రమ రవాణాను అరికట్టాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఎం. శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం వారధి, హెల్ప్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాసదన్‌లో మానవ అక్రమ రవాణా నిర్మూలన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులు, స్త్రీల అక్రమ రవాణాకు సంబంధించి సమాచారం తెలిసిన వెంటనే 1,098కి గానీ, 100కు గానీ ఫోన్ చేయాలని కోరారు. గ్రామాల్లో మాయ మాటలు చెప్పే మోసగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. సినిమాల్లో అవకాశాలు కల్పిస్తామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే బ్రోకర్లతో జాగ్రత్త అని తెలిపారు. చాలామందిని వ్యభిచార గృహాలకు, ప్రమాదకరమైన ఫ్యాక్టరీల్లో పనికి, వెట్టి చాకిరీకి, భిక్షాటనకు, బాలకార్మికులుగా మార్చేందుకు ఈ అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిపారు. దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షణాధికారి సత్యనారాయణ, నీడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు వేణుగోపాల్, మానవ హక్కుల పాలక సంస్థ జిల్లా అధ్యక్షుడు అచ్చిరెడ్డి, ప్రతినిధి వి. లక్ష్మణ్, యాళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీహరి

నీరేది అమాత్యా..!

- ఎంతో ఆర్భాటంగా తోటపల్లి ప్రాజెక్ట్ నుంచి నీరు విడుదల
- అంతలోనే ఎండిపోయి కనిపిస్తున్న కాలువలు
- అయోమయంలో రైతన్నలు



ఎంబేరయ్యగుళ్లు వద్ద వెలవె లబోతున్న తోటపల్లి బ్రాంచి కెనాల్‌కాలువ

నెల్లిమర్ల రూరల్:

రైతు సంక్షేమమే తమ ధ్యేయమంటూ ఊదర గొడుతున్న టీడీపీ పాలకులు ఆచరణలో అమలు చేయలేక విమర్శల పాలవుతున్నారు. కొద్ది రోజుల కిందట ఎంతో ఆర్భాటంగా ప్రాజెక్ట్ నుంచి నీరు విడుదల చేశారు. మండలంలోని ఎంబేరయ్య గుళ్ల గ్రామ సమీపంలో ఉన్న క్రాస్ రెగ్యులేటర్ (12.450 కి.మీ) వద్ద స్థానిక ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు తన అనుచరగణంతో ప్రవహిస్తున్న నీటి ఉద్ధృతిని పరిశీలించారు. ఇంకా కొన్ని గ్రామాలకు అనుసంధానించాలని ఆ శాఖాధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చారు. ఇంతలో ఏమైందో ఏమో గానీ నీటిని విడుదల చేసిన కొద్ది రోజులకే కెనాల్ కాలువలో నీరు అర్ధంతరంగా నిలిచిపోయింది.. తోటపల్లి నీరు రావడంతో ఇక సాగునీటికి ఇబ్బందులుండవని అనుకున్న రైతులంతా ప్రస్తుతం అయోమయంలో ఉన్నారు...– వరుణుడు కరుణిస్తేనే... వర్షాలు కురవకపోయినా తోటపల్లి నీరు వస్తుందన్న నమ్మకంతో మండలంలో అలుగోలు, గుషిణి, తమ్మాపురం, ఆల్తిపాలెం, సతివాడ, ఒమ్మి, మల్యాడ గ్రామాలతో పాటు పూసపాటిరేగ మండలంలో పలు గ్రామాల రైతులు వరి, మొక్కజొన్న, తదితర పంటలు వేశారు. తోటపల్లి కాలువ నుంచి ప్రవహిస్తున్న నీరు ఉద్ధృతిని చూసి రైతన్నలు పొంగిపోయారు. మరి కొన్ని గ్రామాల్లో అయితే అధికారులు స్పందించకపోయినా రైతులందరూ కలిసి కెనాల్ కాలువ నుంచి చెరువులకు నీటిని మళ్లించే ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. అయితే అర్ధంతరంగా నీటిని నిలిపివేయడంతో వరుణుడి కరుణ కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఎలాగైనా నీటిని విడుదుల చేసే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

11వేల ఎకరాలకు ఆధారం..

నెల్లిమర్ల, పూసపాటిరేగ మండలాల్లో 11వేల ఎకరాల పంట పొలాలకు తోటపల్లి కాలువ నీరే ఆధారం. తొలుత విజయనగరం బ్రాంచి కెనాల్‌కు సుమారు 23.075 కిలోమీటర్ల పొడవునా కాలువను అనుసంధానం చేశారు. గరివిడి, నెల్లిమర్ల, గుర్ల, పూసపాటిరేగ మండలాల్లో గల సాగునీటి చెరువులను ముందుగా నింపాలని నిర్ణయించారు. అనంతరం కాలువల ద్వారా పిల్ల కాలువలకు నీటిని మళ్లించాలనేది అధికారుల నిర్ణయం. అయితే పలు కారణాలతో కాలువలు నీరులేక వెలవెలబోతున్నాయి. అధికారులు మాత్రం నీటిని నిలుపదల చేయలేదని చెబుతుండడం విశేషం.



సతివాడ వద్ద కాలువలో కానరాని చుక్కనీరు

నీటి ఉద్ధృతి తగ్గడమే కారణమా..?

తోటపల్లి రిజర్వాయర్‌లో నీటి ఉద్ధృతి తగ్గడం వల్లే కాలువల్లో నీరు లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎంబేరేయగుళ్ల క్రాస్ రెగ్యులేటర్‌కు ముందున్న గ్రామాల రైతులు కాలువలకు అడ్డుకట్ట వేస్తుండడం ప్రధాన సమస్యగా మారింది. దీంతో తర్వాత ఉన్న గ్రామాలకు నీరు ప్రవహించడం లేదు.

నీటిని నిలుపుదల చేయలేదు

తోటపల్లి ప్రాజెక్ట్ నీటిని నిలుపుదల చేయలేదు. వాస్తవానికి జలాశయంలో నీటి ఉద్ధృతి తగ్గింది. దీనికి తోడు పలు గ్రామాల్లో రైతులు సాగునీటి కోసం కాలువులకు అడ్డుకట్ట వేస్తున్నారు. ప్రస్తుతం కాలువులన్నింటినీ పరిశీలిస్తున్నాం. అడ్డుకట్టలు వేసిన దగ్గర స్వయంగా మేమే తొలిగిస్తున్నాం. రైతులు కూడా సహకరించాలి.

– సతీష్, తోటపల్లి ప్రాజెక్ట్ జేఈఈ,

సమస్యలు పరిష్కరించాలి

- వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్



రిలే నిరహార దీక్ష చేస్తున్న 104 ఉద్యోగులు

విజయనగరం ఫోర్ట్: చంద్రన్న సంచార చికిత్స (104) ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ ఎదుట సోమవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు సర్కార్ మానవత్వం లేకుండా వ్యవహారిస్తోందని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. అనంతరం విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీతకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో 104 ఉద్యోగుల సంఘ నాయకులు ఎస్.బాలరాజు, కె.భరత్, రంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు తగదు

- అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

విజయనగరం ఫోర్ట్: అంగన్‌వాడీ సిబ్బందిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రుల వరకు అందరూ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ ఆరోపించారు. సోమవారం స్థానిక కేఎల్ పురంలో ఉన్న సీఐటీయూ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి 400 నుంచి 800 మంది జనాభాకు ఒక అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఆయా కేంద్రాల పరిధిలో గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు సిబ్బంది సేవలందిస్తున్నారని తెలిపారు. అయితే ప్రీస్కూల్ పేరుతో 2 నుంచి 3 వేల జనాభాకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం తగదన్నారు. దీనివల్ల గర్భిణులు, బాలింతలు కేంద్రాలకు రాలేరని తెలిపారు. ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా అమృతహస్తం పథకం ఎందుకు ప్రవేశపెట్టాలని ప్రశ్నించారు. సిబ్బంది సక్రమంగా జీతాలు చెల్లించడం లేదని, అలాగే పోపులు, కూరగాయల బిల్లులు, అద్దె చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల కుదింపును నిరసిస్తూ ఆగష్టు 2న అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘ గౌరవ అధ్యక్షురాలు ఎం.ఉమమహేశ్వరి, ప్రధానకార్యదర్శి ఎం.కృష్ణమ్మ పాల్గొన్నారు.

చైనా వస్తువులకు స్వస్తి పలకండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీవీకే చైర్మన్ నరసింహం, తదితరులు

విజయనగరం టౌన్: మన దేశాన్ని చైనా కబంద హస్తాల నుంచి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ చైనా వస్తువులకు స్వస్తి పలకాలని భారతీయ విద్యాకేంద్రం చైర్మన్ జీఎస్ఏ నరసింహం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మహారాణిపేటలో గల విజ్ఞానభారతి పాఠశాల ఆవరణలో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఐక్య రాజ్యసమితిలో మన సభ్యత్వాన్ని వ్యతిరేకిస్తున్న చైనాని మనం వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో బౌద్ధ గురువు దలైలామా పర్యటనను చైనా వ్యతిరేకించిందని చెప్పారు. భారత భూభాగాలను చైనా తమ భూభాగాలుగా ప్రకటిస్తూ కయ్యానికి కాలుదువ్వుతోందన్నారు. భారత్‌లో ప్రవహించే బ్రహ్మపుత్ర నదిపై (చైనాలో జకోబా నది) డ్యామ్ నిర్మించి ఒక్కసారిగా నీరువిడుదల చేసి మనల్ని ఇబ్బంది పెడుతున్న సంఘటన గుర్తుంచుకోవాలన్నారు. మన దేశ భద్రతకు వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా ఎకనమిక్ కారిడార్ నిర్మాణానికి పూనుకోవడం దారుణమని తెలిపారు. చైనాను శత్రు దేశంగా భావించి ప్రతి ఒక్కరూ చైనా వస్తువులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మేడ్ ఇన్ చైనా అని కాకుండా పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా (పీఆర్‌సీ) అనే పేరుతో వస్తువులను మార్కెట్‌లోకి దింపుతోందని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వికాస తరంగిణి సెంట్రల్ కమిటీ మెంబర్ తల్లాప్రగడ అరుణ, కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

'గ్రేడ్ -2 విద్యుత్ కనెక్షన్' తప్పించాలి

విజయనగరం కంటోన్మెంట్: రేషన్ షాపులకు గ్రేడ్–2 విద్యుత్ కనెక్షన్ ఉండాలంటూ పెట్టిన నిబంధనను మార్చాలని రేషన్ డీలర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంఘ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే రేషన్ డీలర్లకు పలు సమస్యలు వేధిస్తున్నాయని, ఈ సమయంలో కొత్తవలస, తదితర ప్రాంతాల్లో అధికారులు కేసులు నమోదు చేయడం సరికాదని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1400 రేషన్ షాపులకు డొమెస్టిక్ కనెక్షన్ల విధానాన్నే అమలు చేయాలన్నారు. షాపులను నిర్వహించేందుకు అద్దెలు కూడా భారమవుతున్న దశలో అధికారులు ఇలాంటి అనాలోచిత చర్యలు తీసుకోవడం వల్ల డీలర్లు మరింత ఇబ్బందులకు గురవుతారన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రపు రామారావు మాట్లాడుతూ, ఎంఎల్ఎస్ పాయింట్లలో ఈవేయింగ్ అమలు చేయకుండా రేషన్ షాపుల వద్ద మాత్రమే అమలు చేయడం వల్ల డీలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు.

పదోసారి జిల్లా అధ్యక్షుడిగా బుగత..

రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా బుగత వెంకటేశ్వరరావు పదో సారి ఎన్నికయ్యారు. ఈ మేరకు కమిటీ కార్యవర్గం ప్రకటించింది. కార్యక్రమంలో పార్వతీపురం డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ, సంఘ కార్యవర్గం అట్టాడ అప్పారావు, గుప్తా, జగ్గయ్య శెట్టి, కెల్ల భీమారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో 'బదిలీ' పత్రాలు

- నూతన స్థానాల్లో నేటి నుంచి విధులు
- ముగిసిన టీచర్ల బదిలీ ప్రక్రియ



బదిలీ జీఓను సవరించాలని డీఈఓను కోరుతున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు

విజయనగరం అర్బన్: ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. ఈ నెల 22 నుంచి వివిధ క్యాడర్ల ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 6.071 మంది బదిలీకి దరఖాస్తు చేసుకోగా, 3,563 మందికి స్థాన చలనం కలిగింది. ఎస్జీటీ కేటగిరీ ఉపాధ్యాయులలో ప్రభుత్వ, ఏజెన్సీ యాజమాన్యాల పాఠశాలల ఉపాధ్యాయులకు ఇంకా బదిలీ ప్రక్రియ జరగాల్సి ఉంది. రేషనలైజేషన్, విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిర్ధేశించిన 3,631 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను బదిలీలలో చూపించారు. షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 1వ తేదీ నాటికి నూతన స్థానాల్లో ఉపాధ్యాయులు/ప్రధానోపాధ్యాయులు చేరాల్సి ఉంది. బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలోనే జరిగినప్పటికీ రాష్ట్ర పరిధిలోని సర్వర్ ద్వారా నిర్వహంచడం వల్ల బదిలీ ఆదేశాలను కూడా ఉన్నతాధికారుల నుంచే పొందాల్సి ఉంది. మొత్తం బదిలీ ప్రక్రియ ముగియడంలో బదిలీ ఆదేశ పత్రాలను ఆన్‌లైన్ ద్వారా విడుదల చేసే ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో నేరుగా ఉపాధ్యాయుడే ఆ పత్రం తాలూకా ప్రింట్‌ను తీసుకొని సంబంధిత అధికారులకు అందజేసి నూతన స్థానంలో చేరాలి.

టీచర్లు రిలీవ్ కాలేని పరిస్థితులను తొలగించాలి: ఉపాధ్యాయ సంఘాలు

పాఠశాలల్లో ఉపాధ్యాయులందరూ బదిలీ అయితే జీఓ 32 ప్రకారం 50 శాతం మంది మాత్రమే రిలీవ్ అవ్వాలి. మిగిలిన వారు నూతన బదిలీ ఉపాధ్యాయులు వచ్చిన తర్వాతే రిలీవ్ అవ్వాల్సి ఉంది. అయితే ఈ నిబంధన పాటిస్తే ప్రస్తుతం బదిలీల్లో కనీసం 30 శాతం మంది బదిలీ ఉపాధ్యాయులు రిలీవ్ అవ్వలేని పరిస్థితి నెలకొంటుంది. ప్రధానంగా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ సబ్జెక్ట్ టీచర్ పోస్టులలో ఈ సమస్య ఉత్పన్నం అవుతుంది. తప్పనిసరి బదిలీ ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో ఉండం వల్ల ఆయా పాఠశాలల్లో 50 శాతం నిబంధన పాటిస్తే రిలీవ్ చేయలేని ఉపాధ్యాయులు అధికంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జీఓ 32ను సవరించాలని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బంకురు జోగినాయుడు, జిల్లా అధ్యక్షుడు బుఖారీ బాబు, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారావు డిమాండ్ చేశారు.

అందరికీ 'ఏజెన్సీ టు మైదానం' బదిలీ

బదిలీ జీఓల ప్రకారం ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతాలకు కోరుకున్న అందరినీ బదిలీ చేయడానికి డీఈఓ అంగీకరించారని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొన్న 56 మందిలో అందరికీ కాకుండా 20 మందికి మాత్రమే బదిలీ అవకాశం ఇచ్చారని, దీన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. దీనిపై సోమవారం డీఈఓ అరుణకుమారి స్పష్టత ఇచ్చారని తెలిపారు. జిల్లాలో మైదాన ప్రాంతంలో పోస్టులు లేకపోవడం వల్ల తక్షణమే ఇవ్వలేకపోతున్నామని, వీరందరికీ రానున్న రోజుల్లో ఏర్పడిన ఖాళీలకు పంపుతామని డీఈఓ తెలిపారని చెప్పారు.

‘పండగా...



శుభ ‘మంగళం’

శ్రావణ శుద్ధ పాడ్యమి నుంచి అమావాస్య వరకూ నెల రోజుల్లో ప్రతి మంగళ వారం మంగళ గౌరీవ్రతాన్ని మహిళలు జరుపుకోవడం ఆనవాయితీ. మొదటి మంగళవారాన్ని (ఈసారి ఆగస్టు 1న) విధిగా పరిగణించి పూజలు చేయనున్నారు. అష్టలక్ష్మీ పూజ చేసి ప్రసాదంగా పుణ్య స్త్రీలకు గింజ ధాన్యాలైన శనగలను అందజేయడం ఆనవాయితీ. పసుపు, కుంకుమలు చల్లగా ఉండాలని నోములు నోచుకుంటారు.

ఆడపడుచులు భక్తి శ్రద్ధలతో జరుపుకొనే వరలక్ష్మీ వ్రతం.. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణిమ.. తీయని స్నేహానికి నిదర్శనమైన స్నేహితుల దినోత్సవం.. దేశాన్ని దాస్య శృంఖలాల నుంచి తెంచిన దినమైన పంద్రాగస్టు.. గోకుల కృష్ణుని జన్మాష్టమి. విఘ్నాధిపతి గణేశుని చవితి.. ఒకటా రెండా.. పండగలే పండగలు.. ఆగస్టు నెలను ముంచెత్తనున్నాయి. ఆధ్యాత్మిక పరిమళాలు పంచనున్నాయి. మంగళ గౌరీ వ్రతం నుంచి మాతృభాషా దినోత్సవం వరకు విశిష్ట పర్వదినాలు ఆగస్టు నెలను ‘పండగాగస్టు’ను చేయనున్నాయి.

- ఆగస్టులో పండగలే పండగలు
- వరస పర్వదినాలతో పరవశం

వరాలిచ్చే లక్ష్మి



శ్రావణమాసంలో రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకొంటారు. ఇది ఈ ఏడాది ఆగస్టు 4న రానుంది. లక్ష్మిని కొలిస్తే మాంగల్య బలంతో పాటు అష్టైశ్వర్యాలు దక్కుతాయని మహిళలు విశ్వసిస్తారు. ఆ రోజున మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో పూజలు చేస్తారు. దేవతామూర్తుల ఆలయాలను దర్శించి దీవెనలు పొందుతారు.

తేనెకన్నా తీయనిది.. తెలుగు భాష



- విజయనగరం మున్సిపాలిటీ

తెలుగు భాషకు వెయ్యేళ్లకు పైగా ప్రాచీన చరిత్ర ఉంది. మానవ మస్తిష్కానికి జ్ఞానాన్ని చేర్చే వాహకం భాష. భౌతిక ప్రపంచాన్ని శాస్త్రీయంగా అర్థం చేసుకునేందుకు మాతృభాష సరైంది. జన్మనిచ్చిన స్త్రీమూర్తిని అమ్మ అని పిలవడంలో ఉన్న తియ్యదనం మామ్ అనడంలో ఉండదు. ఫ్యాషన్ కోసమో పొరుగువారి మెప్పు కోసమో ఆంగ్ల భాషలోనే అధికంగా మాట్లాడటం సరికాదని గుర్తు చేసేందుకైనా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాల్సిందే.

పార్వతి తనయ గణాధిప..



వినాయక చవితికి సిద్ధమవుతున్న బొజ్జ గణపయ్య ప్రతిమలు

భాద్రపద శుద్ధ చవితి రోజున వినాయక చవితిని ఈ ఏడాది ఆగస్టు 25న జరుపుకొంటారు. గణేశ్ నవరాత్రులు జరగని పల్లె, పట్టణం కనిపించవు. పిల్లల సందడికి పట్టపగ్గాలుండవు. ఏ వీధిని చూసినా గణేశ్ నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతాయి.

సోదర బంధం



రాఖీ పౌర్ణమి కోసం రాఖీల విక్రయం

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన పండుగ రాఖీ పౌర్ణమి. తోడబుట్టిన సోదరిని అక్కున చేర్చుకుని ప్రతిగా చేతికి రాఖీ కట్టించుకునే ఈ పండుగ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ఆవిష్కరిస్తుంది.

గోవిందుడ...

ఆధునికత ఎంత పె...
సంస్థల్లోనూ శ్రీకృష్ణ...
న్నారు. కారణం ఉ...
త్మికం, ఉల్లాసం, విని...
ర్చిన పుణ్య ప్రసాద...
పంటలు బాగా పండ...
పల్లె పట్టణం తేడా లే...
వంగా నిర్వహిస్తారు.



కుపోతారు. ప్రతి ఇల్ల...

చల్లని పోలేర...

శ్రావణ మాసంలో...
21న) పోలేరమ్మ వా...
వారికి ప్రత్యేకంగా క...
కొమ్ము ధరిస్తే స...
నమ్మకం. ఆ రోజున...
లు తీసుకునే ప్రక్రియ...
కాయగూరలతో పు...
పనస ఆకులో ఇడ్లీ పి...
పలు ప్రాంతాల్లో ఆ...
లాపురం, అంబాజీపే...
వారికి గర్భస్రావం క...
మనే శాస్త్రీయత ఉంద...



కొయ్యానపేట సమీపంలో 19-ఆర్ కాలువ వద్ద పూడిక తొలగిస్తున్న మహిళా రైతులు

శ్రమైక జీవన సౌందర్యం

పరవళ్లు తొక్కాల్సిన కాలువలు పూడికతో నిండిపోతున్నాయి. నిండుగా కనిపించాల్సిన నారుమళ్లు ఎండిపోతున్నాయి. నీటితీరువా ముక్కుపిండి వసూలు చేయడం తప్ప కాలువలను ప్రక్షాళన చేయని అధికారుల తీరుతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. అందుకే ఎవరినీ దేబిరించలేదు.. అంతా ఒక్కటయ్యారు. స్వచ్ఛందంగా కాలువలను ప్రక్షాళన చేశారు. మక్కువ మండలం వెంకటభైరిపురానికి చెందిన సుమారు 200మంది రైతులు సోమవారం శ్రమదానం చేశారు. ఆర్ఎంసీ పరిధిలోని 19 ఆర్ కాలువ పరిధిలో కొయ్యానపేట నుంచి వెంకటభైరిపురం వరకు సుమారు 5 కిలోమీటర్ల పొడవున పూడికను తొలగించారు. ఈ ఏడాది కొయ్యానపేట వరకు కాలువలో పూడిక తొలగించి, వెంకటభైరిపురం, తూరుమామిడి గ్రామాలకు వెళ్లే 19-ఆర్, 18-ఆర్, 19-ఆర్ఎల్ కాలువలను పట్టించుకోకపోవడంతో చేసేది లేక రైతులే రంగంలోకి దిగారు. అయిదేళ్లుగా కాలువల్లో పూడిక తీయకపోవడంతో రైతులే ఏటా పూడిక తొలగిస్తున్నారని 19-ఆర్ కాలువ చైర్మన్ మూడడ్ల పారినాయుడు తెలిపారు. వెంకటభైరిపురం గ్రామానికి చెందిన సుమారు 2500 ఎకరాల్లో రైతులు వరి సాగుకు సమాయత్తమయ్యారు. కానీ సాగునీరందక శ్రమదానానికి పూనుకున్నారు. ఇటీవల తూరుమామిడికి చెందిన 50మంది రైతులు 19-ఆర్ ఎల్ కాలువ పూడికను కూడా తొలగించారు.


- మక్కువ



పాపయ్యవలసలో పూడిక...

’గస్టు

...ు అందరివాడే..



...రిగినా కార్పొరేట్, ప్రైవేట్ ప్రభుత్వ ... జన్మాష్టమిని ఘనంగా నిర్వహిస్తు... ట్టి కొట్టే ఉత్సవంలో క్రీడ, ఆధ్యా... ోదం మేళవించడమే. ఉట్టిలో అమ... ాన్ని వ్యవసాయ క్షేత్రంలో చల్లితే ...డుతాయన్న నమ్మకం కూడా ఉంది. ...కుండా ఉట్టి కొట్టే ఉత్సవాన్ని వైభ...

15న స్వాతంత్ర్య దినోత్సవం



ఆంగ్ల సంకెళ్ల నుంచి భరతమాత విముక్తి పొందిన రోజు. ఎందరో త్యాగధనుల కృషికి స్వాతంత్ర్య వాయువులు ప్రసాదించిన రోజు.. ఆగస్టు 15. ఆ రోజు జాతి, మత, కుల, ప్రాంత, భాషా భేదాలకతీతంగా భారతీయులంతా స్వాతంత్ర్య దినోత్సవాన్నిజరుపుకొంటారు. వాహనాలకు జాతీయ పతాకాలను కట్టి దూసు... ...ల్లు, కార్యాలయంపై జాతీయ జెండా రెపరెపలాడుతుంది.

...రమ్మ



...అమావాస్య రోజున (ఈ ఏడాది ఆగస్టు ...ారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మ... ...ంద మొక్కకు పూజ చేసి మెడలో పసుపు ...ర్వ సౌభాగ్యాలు కలుగుతాయన్నది ... పోషక విలువలున్న ఆహారాన్ని మహిళ... ... ఈ పండగలో ఉంది. తొమ్మిది రకాల ...లుసు వండుకుని భోజనం చేస్తారు. ...ండి వేసి ఆవిరి కుడుముగా చేసి తినడం ...చారంగా ఉంది. కోనసీమలోని అమ... ...ట ప్రాంతాల్లో పొట్టెక్కలు పేరుతో నేటికీ హోటళ్లలో విక్రయిస్తున్నారు. ఆడ... ...లగకుండా నిరోధించేందుకు వ్రతం పేరుతో పోషకాహారాన్ని తినిపించడ... ...ని చెబుతారు.



...క తొలగిస్తున్న రైతులు



‘నాలో మురిపెమంతా పాలబువ్వై పంచనీ.. లోలో ఆశలన్నీ నిజమయేలా పెంచనీ’ అని ఒక సినీకవి అమ్మ మనసును అక్షరీకరించాడు. బిడ్డతో అమ్మ మురి‘పాల’ బంధం అనిర్వచనీయం.. ఆరోగ్యకరం. మానవ మేథస్సు ఎంత ఎదిగినా అమ్మ పాలను మించిన పౌష్టికాహారాన్ని శిశువుకు అందించలేకపోతున్నారు. తల్లి పాలతో లభించే వ్యాధి నిరోధక శక్తిని మించింది లేదు. ఎన్ని మాత్రలు మింగినా.. మరెన్ని టానిక్కులు తాగినా ఫలితం లేదు. అమ్మపాల విశిష్టతను తెలిపేందుకే ఏటా ఆగస్టు మొదటి వారంలో 170కి పైగా దేశాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

– జామి

అమ్మ పాలు అమృతం

- అమ్మ పాలతోనే శిశువుకు చక్కని ఆరోగ్యం
- నేటినుంచి తల్లి పాల వారోత్సవాలు
- అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది



తల్లిపాలు పడితేనే శిశువులో ఆరోగ్యవంతమైన పెరుగుదలను చూడగలమని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి బాలల నిధి (యునిసెఫ్) కలిసి 2002లో అంతర్జాతీయ శిశు, బాలపోషణ వ్యూహం మొదలు పెట్టాయి. దానిలో భాగంగా తల్లిపాలు, ప్రాధాన్యం, విశిష్టతను తెలియజేసే కార్యక్రమాలతో ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తున్నాయి. ప్రసవమైనప్పటి నుంచి ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు తాగించాలని సూచించేందుకు ఐసీడీఎస్, ఆరోగ్య, వైద్య శాఖ సిబ్బంది ఆగస్టు 1 నుంచి వారం రోజుల పాటు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

ముర్రుపాలంటే..

బిడ్డ పుట్టిన వెంటనే స్తనం నుంచి వచ్చే మొదటి పాలను ముర్రుపాలు (కొలస్ట్రమ్)అంటారు. సాధారణ పాలు మూడు నుంచి ఆరు రోజుల వరకు తల్లి నుంచి బిడ్డకు లభిస్తాయి. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లి పాలు పట్టించాలి. ఈ పాలు తాగిస్తే శిశువు జీర్ణవ్యవస్థ మెరుగుపడి మలవిసర్జన సాఫీగా జరుగుతుంది.

ప్రయోజనాలు

తల్లిపాలు శిశువుకు సహజమైన ఆహారం. సులభంగా జీర్ణం అవుతుంది. శిశువుకు ఎక్కువ పోషకాహార విలువలున్న ఆహారం అంది ఎదుగుదలకు తోడ్పడుతుంది. శ్వాశకోశ వ్యాధులు, డయేరియా రాకుండా కాపాడుతుంది. ప్రతిరక్షకాలు (యాంటీబాడీస్) ద్వారా బిడ్డ ఎదుగుదలకు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుంది. గొంతు, ఊపిరితిత్తులు, పేగులకు రక్షణ ఇస్తుంది. పాలలో ప్రొటీన్ ద్వారా శిశువుకు సులభంగా జీర్ణం అవుతుంది. తెల్లకణాల ద్వారా వ్యాధికారక వైరస్ బాక్టీరియాల నుంచి రక్షణ కలిగిస్తుంది. ఎక్కువగా ఎమినో ఆమ్లాలు కలిగి ఉండటంతో మెదడు, కళ్ల అభివృద్ధికి సహకరిస్తుంది. శిశు మరణాలు తగ్గుతాయి. తల్లిపాలు తాగని వారికంటే.. తాగిన వారిలో ఐ.క్యూ 8 రెట్లు ఎక్కువగా ఉంటుంది. తల్లి రక్తస్రావాన్ని ఆపుతుంది. రక్తహీనత నుంచి కాపాడుతుంది. తల్లికి గర్భశయ, రొమ్ము క్యాన్సర్ రాకుండా రక్షిస్తుంది. బిడ్డకు పాలు ఇచ్చినంత కాలం తల్లికి గర్భం వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

ఎలా ఇవ్వాలి

శిశువు శరీరం, తల నిటారుగా ఉండాలి. శిశువు నోటికి ఎదురుగా చనుమొన ఉండేలా తిప్పాలి. శిశువు శరీరాన్ని, తన శరీరానికి అదుముకోవాలి. మెడ, భుజాలు మాత్రమే కాకుండా శిశువు శరీరం మొత్తానికి ఆధారం కల్పించాలి.



తల్లిపాలు శ్రేష్టం

తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవి. తల్లిపాలు బిడ్డలకు ఇస్తే వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. పిల్లల ఎదుగుదలకు కూడ తల్లిపాలు దోహదపడతాయి. ఏటా ఆగస్టు మొదటివారంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నాం.

– టి.వెంకటరావు, వైద్యాధికారి, అలమండ పీహెచ్‌సీ

ఆరోగ్యవిద్యతో అవగాహన



తల్లిపాలను అందిస్తే కలిగే ప్రయోజనాలపై ఆరోగ్య విద్య ద్వారా గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్నాం. పుట్టిన గంటలోపు తల్లిపాలు తాగించాలి. క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ, మహిళా ఆరోగ్య సహాయకులు, ఆశాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం.

– ఎన్.అనిల్ ప్రేమ్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్.

మన ఊరు - మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



మనం చేయదగిన పనులను కరపత్రంలో ప్రచురించిన వైద్య ఆరోగ్యశాఖ

పార్వతీపురం టౌన్: గిరిజనుల నుంచి మూఢ నమ్మకాలు, నాటు వైద్యాన్ని దూరం చేసేందుకు ఐటీడీఏ పీఓ లక్ష్మీ షా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ మేరకు మన ఊరు – మన ఆరోగ్యం పేరుతో ఒక కార్యక్రమాన్ని తీసుకురానున్నారు. దీనిలో భాగంగా సబ్‌ప్లాన్ మండలాల్లోని గిరిజనులను చైతన్య పరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. నోటితో అవగాహన కల్పించే కంటే దృశ్య రూపంలో, బుర్రకథలు, పాటల రూపంలో గిరిజనానికి వినిపించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మూఢ నమ్మకాలు, నాటు వైద్యాన్ని చేయడం వల్ల కలిగే నష్టాలు గిరిజనానికి వివరించనున్నారు. గిరిపుత్రులు వాడే వస్తువులను, భాషను ఆధారంగా చేసుకుని కథలు, పాటలు రచించి, సవర, గదబ లాంటి గిరిజన భాషల్లో వారి చెంతకు చేర్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ మేరకు ఆరోగ్యం విషయంలో చేయాల్సిన పనులేమిటో వివరిస్తూ కరపత్రాలను ముద్రించి గిరిజన గ్రామాల్లో పంచుతున్నారు. రేలారే రేలా, బుర్రకథ బృందాలు కూడా విస్తారంగా పర్యటనలు చేస్తాయి. ఈ మేరకు సోమవారం రేలారే రేలా బృందానికి చెందిన రఘు అనే గాయకుడిని పిలిపించి ఐటీడీఏలో పాట పాడించారు. చెట్టు గొప్పతనం, కంప్యూటర్ యుగంలో మానవుడు అనుసరిస్తున్న వైఖరీపై ఆయన పాటలు పాడారు. ఇవన్నీ చేస్తే గిరిపుత్రులు ఖచ్చితంగా మారుతారని పీఓ విశ్వసిస్తున్నారు.

అనుమతి లేకుండా భవనాలు నిర్మిస్తే చర్యలు

తెర్లాం రూరల్ (బొబ్బిలి): గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా లే అవుట్లు వేసినా, భవనాలు, ఇళ్లు నిర్మించినా చర్యలు తప్పవని జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి ఎం. సత్యనారాయణ తెలిపారు. సోమవారం తెర్లాం మండల పరిషత్ సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులకు లే అవుట్లు, భవన నిర్మాణాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా లే అవుట్లు వేయడం, భవనాలు నిర్మించడం, ఇళ్లు కట్టడం వంటివి ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిపై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనుమతి లేకుండా గ్రామాల్లో లే అవుట్లు వేసినా, అక్రమ కట్టడాలు కట్టినా, భవనాలు, ఇళ్లు నిర్మించినా వెంటనే కార్యదర్శులు వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో వేసిన లే అవుట్లకు, భవనాలకు, ఇళ్ల నిర్మాణాలకు తప్పనిసరిగా పంచాయతీ అనుమతులు తీసుకోవాలని, కార్యదర్శి, ఈఓపీఆర్‌డీలు పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాలని కోరారు. లే అవుట్లు, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అనుమతులు ఎలా ఇవ్వాలనే దానిపై కార్యదర్శులకు ఆయన అవగాహన కల్పించారు.

ఎయిర్‌ఫోర్స్‌లో ఎంపికలు

విజయనగరం కంటోన్మెంట్: ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో గ్రూప్ వై, ఐఏఎఫ్ ఎస్ ట్రేడుల్లో వచ్చే నెల 9 నుంచి 11 వరకు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్టు సెట్విజ్ సీఈఓ ఎం సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థులు ఇంటర్‌లో అన్నీ సబ్జెక్టుల్లోనూ 50 శాతం సరాసరి మార్కులు, ఇంగ్లిష్‌లో 50 శాతం మార్కులతో పాసై ఉండాలన్నారు. వయోపరిమితి (13.01.1998–27.01.2001 మధ్య జన్మించి ఉండాలి) 17–21 ఏళ్ల మధ్య ఉండాలని తెలిపారు. కనీస ఎత్తు 152.5 సెంమీ ఉండాలని పేర్కొన్నారు. వచ్చే నెల 9న విజయనగరం జిల్లా అభ్యర్థులకు 1.6 కి.మీల పరుగుపందెం నిర్వహిస్తారనీ లక్ష్యాన్ని 5.40 నిమిషాల్లో అదిగమించాలన్నారు. అనంతరం రాతపరీక్ష ఉంటుందన్నారు. ఇందుకోసం సెట్విజ్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 3న స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలని కోరారు. రాజీవ్ క్రీడా మైదానంలో ఉదయం 8 గంటలకు జరిగే ఈ టెస్ట్‌కు టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లు, ఆధార్ ఒరిజినల్, రెసిడెన్షియల్ సర్టిఫికెట్, మొత్తంగా ఒక జిరాక్స్ సెట్ తీసుకుని హాజరు కావాలని సీఈఓ సత్యనారాయణ తెలిపారు.

చేతి చమురు.. వదలాల్సిందేనా..?



- రేషన్‌కార్డుల అనుసంధానం ఇకపై మీ సేవల్లో..!
- సైట్‌ను క్లోజ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఆధార్ అనుసంధానం కావాలంటే ఫీజులు కట్టాల్సిందే

విజయనగరం కంటోన్మెంట్:

మీ రేషన్ కార్డు ఆధార్‌తో అనుసంధానం చేయాలా..? అయితే ఇక మీ సేవలో పైసలు చెల్లించి దరఖాస్తు చేయాల్సిందే..! ఇన్నాళ్లూ తహసీల్దార్, డీఎస్‌ఓ కార్యాలయాల్లో ఉచితంగా చేపట్టే ఈ ప్రక్రియ ఇక చెల్లింపు సేవలోకి రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానుందని తెలుస్తోంది. దీనికి సంబంధించిన వెబ్‌పేజ్ ప్రస్తుతం క్లోజ్ అయింది. దీంతో జిల్లాలోని పలువురు రేషన్ కార్డుదారులు జిల్లా కేంద్రానికి, మండల కార్యాలయానికి వస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రేషన్ సరుకులు పొందాలన్నా, మరే ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నా రేషన్ కార్డులు ఆధార్‌తో అనుసంధానం కావాలి.

మూడేళ్లుగా జరుగుతున్నా..

ఈ ప్రక్రియ గత మూడేళ్లుగా జరుగుతుంది. కానీ ఇంకా చాలా మంది ఆధార్ అనుసంధానం కాకపోవడంతో నిత్యం వివిధ కార్యాలయాలకు తిరుగుతున్నారు. కొన్ని సాంకేతిక పరమైన తప్పిదాల కారణంగా ఆధార్‌తో అనుసంధానం అయి ఉన్న కార్డులు కూడా మరో నెలకు ఆధార్ అథెంటికేషన్ లేదనే సమాచారం వస్తుంది. దీంతో పాటు కొత్తగా పుట్టిన వారి ఆధార్ కార్డును కూడా జాబితాల్లో పొందుపరచాల్సి ఉంటుంది. గతంలో ఈ ప్రక్రియ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉచితంగా చేపట్టేవారు. కానీ ఈ సైట్ కొద్ది రోజులుగా నిలిపివేశారు. దీనిపై యంత్రాంగానికి వచ్చిన సమాచారం మేరకు ఇందులో కొన్ని మార్పులు చేర్పులు చేస్తున్నారనీ, ఈ సేవలను మీ సేవ కేంద్రాలకు బదలాయించాలని నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలిసింది.

నిత్యం ఇదే పని..!

జిల్లాలోని 7 లక్షలకు పైగా రేషన్ కార్డుల్లో ప్రతీ నెలా పలు కార్డులు, కార్డుల్లోని సభ్యుల్లో కొందరికి ఆధార్ అనుసంధానం తప్పిపోయింది. మళ్లీ మరుసటి నెలలో ఈ అనుసంధానాన్ని తహసీల్దార్ కార్యాలయాల్లోని పౌర సరఫరాల డీటీ, ఆర్‌ఐలు తిరిగి చేపడుతున్నారు. ఇలా ఈ కార్యక్రమం నిత్యం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ వ్యవస్థను మీసేవా కేంద్రాలకు అప్పగిస్తే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ కార్డులకు ఆధార్ అనుసంధానం, రేషన్‌కార్డుల్లో చేర్పులు, మార్పులకు అవసరమైన ఆధార్ సైట్‌లో ప్రభుత్వం క్లోజ్ చేయడం వల్ల ప్రస్తుతం గృహ నిర్మాణాలకు సంబంధించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో హౌసింగ్ లబ్ధిదారులకు సంబంధించి రేషన్ కార్డులు ఓపెన్ కావడం లేదనే ఫిర్యాదులతో జిల్లా కేంద్రానికి వస్తున్నారు. ఇలాంటప్పుడు ఈ సైట్‌పేజ్ క్లోజ్ చేసి ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

సైట్ పని చేయడం లేదు..

ప్రస్తుతం సైట్ పని చేయడం లేదు. దీనిపై ఉన్నతాధికారులతో చర్చిస్తున్నాం. విధానంలో కొన్ని మార్పులు చేసేందుకే ప్రస్తుతం సైట్ క్లోజ్ చేశారని, త్వరలోనే మళ్లీ తెరుస్తారు.

– ఆర్. సూర్యనారాయణ,
పౌర సరఫరాల శాఖ సహాయాధికారి.

పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించాలి

- కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం మున్సిపాలిటీ:

పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించాలని, దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వివేక్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు 158 దరఖాస్తులు రాగా 151 నూతన పరిశ్రమల స్థాపనకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ఇసుక నిర్మాణాలపై ఉన్న అపోహను తొలగించాలని ఆయన మైనింగ్ అధికారులను ఆదేశించారు. ఇసుక కమిటీలతో చర్చలు జరిపి సమస్యలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. అధికారులు వాల్టా చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. డెక్కన్ ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమ ప్రతినిధులు ఇసుక సేకరణపై అనుమతులు ఇవ్వాల్సిందిగా కోరారు. గోపాలపల్లి, వేములాపల్లి ఇసుక రీచ్‌లపై ఉన్న అభ్యంతరాలపై రెవెన్యూ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది మార్చి 17 నుంచి జూలై వరకు 220 సార్లు విద్యుత్ అంతరాయం కలగడం వల్ల పరిశ్రమల నిర్వహణ కష్టంగా ఉందని ఏపీ ఫైబర్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. గ్రానైట్ లీజుకు 475 దరఖాస్తులు అందాయని వాటిలో 100 దరఖాస్తులు తిరస్కరించామని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉదయ్‌భాస్కర్ వివరించారు. సమావేశంలో ఆర్డీఓలు శ్రీనివాసమూర్తి, బి.సుదర్శనదొర, కెఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలత, ఏపీఐఐసీ జనరల్ మేనేజర్ పి.యతిరాజులు, మేనేజర్ ఎం.కరుణకుమార్, ఎల్‌డీఎం గురవయ్య, కమర్షియల్ ట్యాక్స్ అధికారి డి.కృష్ణ, ట్రాన్స్‌కో, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ సంస్థల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు ఏర్పాట్లు పూర్తి

- డీఎంహెచ్‌ఓ పద్మజ

విజయనగరం ఫోర్ట్:

మీజిల్స్ –రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ వేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఎంహెచ్‌ఓ పద్మజ తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 5 వరకు వ్యాక్సిన్ వేయనున్నట్లు పేర్కొన్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసున్న పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయాలని తెలిపారు. ఇంతకు ముందు వేసుకున్నా మళ్లీ ఇప్పుడు వేసుకోవాలని సూచించారు. ఈ వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు వారి దగ్గరకే వెళ్లి వ్యాక్సిన్ వేస్తామని తెలిపారు.

శిక్షణ పొందిన వారు మాత్రమే వ్యాక్సిన్ వేస్తారని వివరించారు. తొలి విడతలో దేశంలోని 5 రాష్ట్రాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నారని, రెండో విడత 8 రాష్ట్రాల్లో వేస్తారని, అందులో కూడా మన రాష్ట్రం ఉందని పేర్కొన్నారు. ఒక వేళ సైడ్ ఎఫెక్ట్స్ వచ్చినా వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచామని తెలిపారు. రోజుకి ఒక ఏఎన్‌ఎం 200 మంది పిల్లలకు మాత్రమే వ్యాక్సిన్ వేస్తారని, మొత్తంగా 5,52,812 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయనున్నట్టు తెలిపారు. వ్యాక్సిన్ వేసేందుకు 760 మంది ఏఎన్‌ఎంలు, 80 మంది స్టాఫ్ నర్సులు, 318 మంది సూపర్‌వైజర్లు, 2550 మంది ఆశవర్కర్లు, 3,557 మంది ఇతర సిబ్బందిని నియమించామన్నారు. సమావేశంలో డీఐఓ కిషోర్‌కుమార్, పిల్లల వైద్యులు వెంకటేశ్వరావు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ పద్మజ

జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షుడిగా మోహన్‌కుమార్



విజయనగరం లీగల్: జిల్లా వినియోగదారుల ఫోరం (కోర్టు) అధ్యక్షుడిగా వి.మోహన్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన టి.శ్రీరామ్మూర్తి జూన్ 30న పదవీ విరమణ చేసిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖ, విజయనగరం జిల్లాల్లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేసినట్లు తెలిపారు. అనంతరం మేజిస్ట్రేట్‌గా ఎంపికై అదనపు జిల్లా జడ్జిగా ఉద్యోగోన్నతి పొందినట్లు వివరించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు మూడో అదనపు జిల్లా జడ్జిగా పనిచేసి జూన్ 30న ఉద్యోగ విరమణ చేసినట్లు తెలిపారు. జిల్లా ఫోరంలో పెండింగ్‌లో ఉన్న కేసుల గణాంకాలను పరిశీలిస్తే ప్రజల్లో చట్టంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా న్యాయసేవా సంస్థ, న్యాయవాదుల సహకారంతో ముందుకు వెళతామన్నారు. జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విజయనగరం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సురేష్ ఆయన్ని కలిసి అభినందించారు.

కళాశాలలకు హాస్టళ్ల ఏర్పాటు

విజయనగరం కంటోన్మెంట్: జిల్లాలో పది కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేసినట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.సునీల్ రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం, ఎస్ కోట,గజపతి నగరం, చీపురుపల్లి, కొత్త వలస, బలిజపేటల్లో బాలుర వసతి గృహాలు, పార్వతీపురం, ఎస్ కోట, కొత్తవలస,గజపతినగరం, విజయనగరంలలో బాలికల హాస్టళ్లను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు.

ఎస్సీ వార్డెన్లను బీసీ వసతి గృహాలకు..

జిల్లాలో మూడేళ్లుగా విలీనమైన ఎస్సీ హాస్టళ్లలో పనిచేస్తున్న వసతి గృహ సంక్షేమాధికారులను బీసీ హాస్టళ్లకు సర్దుబాటు చేసినట్లు ఎస్సీ వెల్ఫేర్ డీడీ సునీల్ రాజ్‌కుమార్ తెలిపారు. కలవచర్ల, రావాడ, కురుపాం, పెద్దూరు, మెయి ద, మెరకముడిదాం, దేవుపల్లి, చీపురుపల్లి,కొమరాడ,చినమేరంగిల్లోని హాస్టళ్లకు వీరిని డిప్యూట్ చేసినట్టు పేర్కొన్నారు.

వినతుల వెల్లువ


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

☛ కలెక్టరేట్ గ్రీవెన్స్‌సెల్‌కు 260 వినతులు

విజయనగరం గంటస్తంభం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌కు వినతులు వెల్లువెత్తాయి. గత వారం కేవలం 65 వినతులు రాగా ఈ వారం 260కు పైగా అర్జీలు కలెక్టర్ వివేక్‌యాదవ్‌కు అందజేశారు. వినతులను కలెక్టర్‌తో పాటు డీఆర్వో ఆర్.ఎస్.రాజ్‌కుమార్ స్వీకరించారు. పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వినతులను పరిశీలిస్తే...

ఎత్తిపోతల పథం ప్రారంభించండి

ఎస్.కోట మండలం ధర్మవరంలో ఎత్తిపోతల పథకం ప్రారంభించాలని మామిడిపల్లి, ధర్మవరం గ్రామాల రైతులు కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. శ్రీసాయిరాం ఎత్తిపోతల పథకం పూర్తిగా పాడైందని, దాని స్థానంలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన పథకం విద్యుత్, నీటి పారుదలశాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదని రైతులు ఎల్.శ్రీనివాసరావు, ఈదిబిల్లి సూర్యనారాయణ తదితరులు కలెక్టర్‌కు వివరించారు.

ఆటో డ్రైవర్లపై కేసులు ఆపాలి

ఆటో డ్రైవర్లపై కేసుల నమోదును ఆపించాలని ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు బి.సన్యాసిరావు, అధ్యక్షుడు ఎన్.అప్పలరాజరెడ్డిలు కోరారు. పరిశ్రమలు మూతపడడంతో యువతకు ఆటోలు ఉపాధిగా మారాయని, పోలీసులతోపాటు ఆర్టీసీ స్కాడ్‌లు కేసులు పెట్టి, వేలాదిరూపాయలు జరిమానా వేయడంతో జీవనానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. పస్తులతో పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు.

రైతుమిత్రల ఎంపికలో అక్రమాలు

తెర్లాం మండలం వెలుగు పరిధిలో ఆర్‌జీబీపీ పథకం కింద రైతుమిత్రల నియామకంలో అక్రమాలు జరిగాయని తెర్లాం మండలం రైతు సంఘాల కోశాధికారి ఎ.రాము, సభ్యులు పి.సత్యారావు, పడాల శంకరరావులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మండలంలో 97 వెటర్నరీ, 133 వ్యవసాయ రైతు మిత్ర సంఘాలు ఉన్నాయని, వీరి నుంచి 15 మందితో మండల కమిటీ ఏర్పాటైందన్నారు. సంఘాలకు చేదోడువాదోడుగా ఉండేందుకు వెటర్నరీ తరపున ఇద్దరు, వ్యవసాయ రైతు సంఘాల తరపున ముగ్గురు రైతు మిత్రలను కమిటీకి సంబంధం లేకుండా ఏపీఎం నియమించారన్నారు.

ఎస్టీ కేటగిరీకి కేటాయించాలి

పార్వతీపురం మండలం డి.ములగ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఎస్టీ కేటగిరీకి కేటాయించాలని గ్రామానికి చెందిన ఎస్.వరలక్ష్మి కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ ఏడాది జూన్ 6న నోటిఫికేషన్ ఇచ్చారని, అన్ని అర్హతలు ఉన్న తను దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. రోస్టర్ ప్రకారం ఆ పోస్టు ఎస్టీకి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యలు పరిష్కరించండి

పార్వతీపురం టౌన్: సమస్యలు పరిష్కరించాలంటూ పలు గ్రామాల గిరిజనులు పార్వతీపురం గిరిమిత్ర సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో ఏపీవో వీఎస్ ప్రభాకరరావుకు విన్నవించారు. చేతిపంపులు, మోటారు బోర్లు వేయాలంటూ కురుపాం మండలం ఏగులవాడ పంచాయతీ ఈతమానుగూడ కాలనీకి చెందిన బిడ్డిక ఈశ్వరరావు, కురుపాం మండలం గొటివాడ గ్రామ పంచాయతీ బండిగూడ గ్రామానికి చెందిన బి.రంగారావు వినతిపత్రం అందజేశారు. ట్రాక్టర్ రుణం మంజూరు చేయాలని సాలూరు మండలం పెదపదం పంచాయతీ పాలమామిడి వలస గ్రామానికి చెందిన తాడంగి సోమయ్య కోరారు. ఇళ్ల బిల్లు మంజూరు చేయాలని కురుపాం మండలం పగులవాడ పంచాయతీ శారదాపురం గ్రామానికి చెందిన బిడ్డిక అడ్డ విజ్ఞప్తి చేశారు. విద్యుదాఘాతానికి గురైన కొమరాడ మండలం పూడేసు గ్రామానికి చెందిన హిమరిక లింగరాజుకు వైద్యం కోసం ఆర్థిక సాయం అందించాలని తండ్రి నిమ్మక వీరయ్య ఏపీవోకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీడీ నారాయణుడు, ఈఈ టీడబ్ల్యూ కుమార్, ఐసీడీఎస్, ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ గ్రీవెన్స్ సెల్‌కు 16 ఫిర్యాదులు


వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ జి.పాలరాజు

విజయనగరం టౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎస్పీ గ్రీవెన్స్ సెల్‌కు 16 మంది ఫిర్యాదులు అందజేశారని ఎస్పీ జి.పాలరాజు తెలిపారు. వాటిలో కొన్ని...

❖ ఇంటి అవసరాల కోసం విశాఖకు చెందిన వీర్రాజు అనే వ్యక్తి నుంచి రూ.2 లక్షలు తీసుకున్నానని, ఇప్పుడు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వకపోతే చంపుతానంటూ బెదిరిస్తున్నారని, కొంత గడువు ఇస్తే అప్పు తీర్చేస్తానంటూ విజయనగరం పట్టణానికి చెందిన ఇరుకుళ్ల కృష్ణమూర్తి ఎస్పీకి తెలియజేశారు.

❖ స్థలం కొనుగోలు నిమిత్తం గౌరీశ్వరరావు అనే వ్యక్తికి అడ్వాన్సుగా రూ.2 లక్షలు ఇచ్చానని, సదరు వ్యక్తి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయకుండా, డబ్బులు తిరిగి చెల్లించకుండా, తనను తిప్పుతున్నట్టు తెర్లాం మండలం సుందరాడకు చెందిన మురళీ ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

❖ పార్కింగ్ గార్డుగా కొట్నాన నాగభూషణం అనే వ్యక్తి వద్ద పనిచేస్తున్నానని, జీతం చెల్లించడంలేదని, అనారోగ్యంతో సెలవు పెడితే తన స్థానంలో వేరొకరిని నియమించాడని, న్యాయం చేయలంటూ కొత్తవలసకు చెందిన సూరిబాబు అనే వ్యక్తి ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

❖ తను 2008లో ఉద్యోగ విరమణ చేశానని, తన కుటుంబ సభ్యులు పెన్షన్ పుస్తకం, ఏటీఎం కార్డు తీసుకుని తనకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని పట్టణంలో కె.ఎల్.పురానికి చెందిన పోల ఈశ్వరరావు ఫిర్యాదు చేశారు.

ఖైదీల హక్కుల పరిరక్షణే సంస్థ లక్ష్యం

❖ జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి శ్రీహరి


ఖైదీలతో మాట్లాడుతున్న సంస్థ కార్యదర్శి శ్రీహరి

విజయనగరం లీగల్: విచారణ ఖైదీల హక్కుల పరిరక్షణే జిల్లా న్యాయసేవా సంస్థ లక్ష్యమని ఆ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం. శ్రీహరి అన్నారు. స్థానిక సబ్ జైలులో సోమవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఖైదీలందరినీ వారి కేసుల్లో విచారణ జరిపేందుకు న్యాయవాదులను కోర్టుల్లో నియమించామన్నారు. వారికి ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. బెయిల్ పిటిషన్‌తో పాటు కేసు విచారణ పూర్తయ్యే వరకు ఖైదీలకు పూర్తిస్థాయిలో న్యాయసహాయం అందిస్తారన్నారు. అనంతరం ఖైదీలతో కాసేపు మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పి.రవి, కె.నాగమణి, సబ్ జైలు సూపరింటెండెంట్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వుడా అభివృద్ధి ప్రణాళికపై చర్చ


సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు వృద్ధీ, సమీర్ నిజామ్ తదితరులు

పూసపాటిరేగ: వుడా అభివృద్ధి ప్రణాళికపై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆర్.ఎర్రన్నాయుడు అధ్యక్షతన సోమవారం చర్చి ంచారు. మండలంలోని పూసపాటిరేగ, చింతపల్లి, రెల్లివలస గ్రామాల్లో 20 సంవత్సరాల కాలానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేశారు. ఆయా గ్రామాల పరిధిలోని భౌగోళిక, సాంఘిక, ఆర్థిక పరిస్థితులపై లీ అసోసియేట్ కన్సల్టెన్సీ ప్రతినిధులు ఆరా తీశారు. ఈ సందర్భంగా లీ అసోసియేషన్ డిప్యూటీ ప్లానర్లు డి.వృద్ధీ, ఎం.సమీర్ నిజామ్‌లు మాట్లాడుతూ విశాఖమెట్రోపాలిటిన్ రీజియన్ డెవలప్‌మెంట్ ఏరియా కింద 6764.59 చదరపు కిలోమీటర్ల పరిధిలో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. విజయనగరం జిల్లాలో 16 మండలాల్లోని 521 గ్రామాలు, శ్రీకాకుళం జిల్లాలో 11 మండలాల్లో 417 గ్రామాలు, విశాఖలో 19 మండలాల్లో 374 గ్రామాలు, తూర్పుగోదావరిలో 4 మండలాల్లో 28 గ్రామాలు వుడాపరిధిలోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కలెక్టర్ మాట వినరా?

❖ గ్రీవెన్స్‌సెల్‌కు గైర్హాజరైన అధికారులపై కలెక్టర్ మండిపాటు

❖ నోటీసులు జారీ చేయాలని డీఆర్వోకు ఆదేశం

❖ జెడ్పీకి డీపీవో కార్యాలయం మార్చకపోవడంపై ఆగ్రహం


కలెక్టరు వివేక్‌యాదవ్

విజయనగరం గంటస్తంభం: ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే కలెక్టర్ వివేక్‌యాదవ్ సోమవారం గ్రీవెన్స్‌సెల్‌లో చిర్రెత్తుపోయారు. అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. నామాట వినరా... నా ఆదేశాలు పాటించరా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులపై ఏకంగా చర్యలకు ఆదేశించారు. దీంతో ఒక పావు గంట సమయం జనం, సిబ్బందితో గందరగోళంగా ఉండే కలెక్టరేట్ గ్రీవెన్స్ ప్రాంగాణంలో నిశ్శబ్దం ఆవరించింది. ఇంతకీ కలెక్టరు ఆగ్రహానికి కారాణాలేమిటో విశ్లేషిస్తే...

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంలో ప్రజా ఫిర్యాదుపై చర్చించేందుకు డీపీవో సత్యనారాయణను పిలిచారు. ఈ క్రమంలో డీపీవో కార్యాలయాన్ని జెడ్పీ పరిషత్ కార్యాలయం పరిధిలోకి మార్పు చేశారా? అని డీపీవోను ప్రశ్నించారు. లేదని సమాధానం చెప్పిన డీపీవో జెడ్పీ ఛైర్‌పర్సన్ వద్దన్నారని తెలిపారు. జెడ్పీ తన పరిధిలో ఉంటుందని, మీరు ఇక్కడకు రావద్దని చెప్పినట్టు వివరించారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ అక్కడున్న జెడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీధర్ రాజాను పిలిచి కారణమేమిటని అడిగారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ అభిప్రాయాన్ని ఆయన చెప్పడంతో డీపీవో, డిప్యూటీ సీఈవోపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రాథమికంగా కార్యాలయం, సిబ్బంది జీపీడీ కంట్రోల్‌లో ఉంటుందని, తాను చెప్పినట్టు వింటారా? లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందు తాను చెప్పినట్లు చేయాలని తెలిపారు. అక్కడ గదులు లేవని చెప్పగా సర్దుబాటు చేసుకుని అక్కడే ఉండాలని, తక్షణం అక్కడకు మారాలని ఆదేశించారు.

పంచాయతీరాజ్ అధికారుల తీరుపై ఆగ్రహం

గ్రీవెన్స్‌సెల్ చివర్లో మరోసారి ఆగ్రహంతో ఊగిపోయారు. ఈసారి పంచాయతీరాజ్ అధికారులతో పాటు గ్రీవెన్స్‌కు రాని అధికారులపై మండిపడ్డారు. మెరైన్ సంబంధ వ్యవహారాలపై శిక్షణ ఇచ్చేందుకు ఆ విభాగం అధికారులు ఇద్దరు ఇంజినీర్లను పంపాలని మత్స్యశాఖ అధికారులను కోరారు. ఈ మేరకు డీడీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన పంచాయతీరాజ్ అధికారులకు ఇద్దరు ఇంజినీర్లు పేర్లు ఇవ్వాలని సూచించారు. ఈ విషయంపై మత్స్యశాఖ డీడీని ఆరా తీయగా ఇంజినీర్లు ఖాళీ లేరని, పంపలేమని పీఆర్ ఈఈ చెప్పినట్లు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ పంపమన్నా పంపరా? కలెక్టరు మాట వినరా? అంటూ మరోసారి గద్గద స్వరంతో మండిపడ్డారు. ఇంతకీ ఈఈ ఎక్కడని అనగా రాలేదని చెప్పడంతో ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఎవరి అనుమతి తీసుకుని ఉండిపోయారని మండిపడ్డారు. ఇంతకీ ఎంతమంది అధికారులు రాలేదని తెలుసుకునేందుకు శాఖల వారీగా అధికారులను పిలిచారు. చాలామంది జిల్లా అధికారులు రాకపోగా, కిందస్థాయి సిబ్బందిని పంపడంతో మండిపడ్డారు. ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు ఎంతో దూరం నుంచి ఇక్కడకు వస్తే అధికారులు రాకుండా ఎక్కడ ఉన్నారన్నారు. ప్రజాసమస్యలపై పట్టింపులేదన్నారు. గ్రీవెన్స్‌కు రాని అధికారులందరికీ నోటీసులు జారీ చేయాలని డీఆర్వో ఆర్.ఎస్.రాజ్‌కుమార్‌ను ఆదేశించారు. ఇకపై రాని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. దీంతో అధి కారులు బిత్తర పోయారు. సాధారణంగా మాట గట్టిగా అనని కలెక్టర్ ఒకేసారి కేకలు వేయడంతో మౌనంగా ఉండిపోయారు. కలెక్టర్ అక్కడ నుంచి వెళ్లిపోయిన తర్వాత అంతా ఆయన ఆగ్రహంపై చర్చించుకోవడం కొసమెరుపు.

డీలర్ల సంక్షేమమే ధ్యేయం



చెక్కులు అందజేస్తున్న బుగత

విజయనగరం కంటోన్మెంట్: జిల్లాలోని రేషన్ డీలర్ల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఏపీ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక పింఛనర్ల భవనంలో రేషన్ డీలర్ల కుటుంబాలకు సంఘం తరఫున ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మృతి చెందిన రేషన్ డీలర్ల కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేందుకు గతంలో డీలర్ల కమీషన్‌ను డిపాజిట్ చేయించామన్నారు. దీనిపై వచ్చే వడ్డీతో ఇటువంటి వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఇటువంటి సహకార వ్యవస్థ ఎక్కడా లేదన్నారు. ఈ సందర్భంగా గరివిడి, కొత్తవలస తదితర ప్రాంతాలకు చెందిన 8 మంది మృతి చెందిన రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికీ రూ.25వేల చొప్పున చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కార్య నిర్వాహక అధ్యక్షుడు సముద్రపు రామారావు, ఇతర కార్యవర్గం బి. సత్యనారాయణ, అట్టాడ అప్పారావు, గుప్త, జగ్గయ్య శెట్టి, కెల్ల భీమారావు తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహం ప్రారంభం

విజయనగరం కంటోన్మెంట్: జిల్లా కేంద్రంలోని సుంకరి వీధిలో షెడ్యూల్ కులాలకు చెందిన కళాశాల విద్యార్థినుల వసతిగృహాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్‌డబ్ల్యూ పి. రత్నం మాట్లాడుతూ సీట్ల కోసం ఇంటర్, డిగ్రీ, పీజీ, వృత్తి విద్య అభ్యసిస్తున్న విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పిలకా దేవి, ఏఎస్‌డబ్ల్యూ పి. శశిభూషణరావు, వసతి గృహ సంక్షేమాధికారులు బి. చంద్రినాయుడు, కె. విజయ నిర్మల, జి. ఇమ్మాన్యుయేల్, ఎస్‌వీఎస్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చెట్ల సంరక్షణ అందరి బాధ్యత

● మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ

విజయనగరం అర్బన్: పర్యావరణానికి మూలమైన చెట్ల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రింగ్‌రోడ్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో 'వనం–మనం' కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖాధికారి పద్మజ, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ కోరాడ, పాఠశాల డీన్లు, ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలపై ఆరా



బీసీ వసతి గృహంలో సిబ్బందిని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే మీసాల గీత

విజయనగరం కంటోన్మెంట్: పట్టణంలోని 15వ వార్డులో ఉన్న బీసీ కళాశాల హాస్టల్‌ను ఎమ్మెల్యే మీసాల గీత సోమవారం పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ, సౌకర్యాలు ఎలా అందిస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు రూ. 8.23 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ కనకమహాలక్ష్మి, కౌన్సిలర్ రాతు నరసింహమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ సైలాడ త్రినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

● ఎస్పీ పాలరాజు



పదవీవిరమణ చెందిన ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతున్న ఎస్పీ పాలరాజు, తదితరులు

విజయనగరం టౌన్: అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు వస్తుందని ఎస్పీ జి. పాలరాజు అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ఎస్సై సుంకరి సత్యనారాయణ, ఏఎస్సై పసుపురెడ్డి రామారావులను సోమవారం స్థానిక పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరంతర ఉద్యోగ బాధ్యతలతో గడిపిన పోలీసులు ఉద్యోగ విరమణ తర్వాత ప్రశాంత జీవనం గడపాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఉద్యోగవిరమణ చేసిన రోజునే ఉద్యోగులకువచ్చే అన్ని బెనిఫిట్స్‌ను అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘ అధ్యక్షుడు ఎంవీఆర్ సింహాచలం (రామా), డీఎస్పీలు ఏవీ రమణ, కుమారస్వామి, వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్, టూటౌన్ సీఐ ఇ.నరసింహమూర్తి, రూరల్ సీఐ దాసరి లక్ష్మణరావు, డీసీఆర్‌బీ సీఐ రఘు శ్రీనివాస్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

భౌగోళిక పరిస్థితులు అధ్యయనం చేయాలి

● కలెక్టర్ వివేక్‌యాదవ్



జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభిస్తున్న కలెక్టర్ వివేక్ యాదవ్

విజయనగరం కంటోన్మెంట్: జాతీయ, ప్రాంతీయ చరిత్రలు, భాషల పట్ల అవగాహన పెంపొందించుకుని వాటిపై అధ్యయనం చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. జిల్లా నుంచి అనంతపురం వెళ్లే విజ్ఞానయాత్ర బస్సును సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాకు చెందిన 50 మంది యువత యాత్రకు వెళ్తున్నారన్నారు. ఐదు రోజుల పాటు అనంతపురంలో పర్యటించే మీరంతా అన్ని విధానాలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అక్కడి పథకాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలన్నారు. కార్యక్రమంలో సెట్విజ్ సీఈఓ ఎం. సత్యనారాయణ, మేనేజర్ నాగేశ్వరరావు, సహాయ మేనేజర్ అప్పలనాయుడు, వివిధ ప్రాంతాలకు చెందిన యువత పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే , తదితరులు

విజయనగరం మున్సిపాలిటీ: మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు బాబామెట్ట ఎంఐజీ కాలనీలో రూ. 23 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు, సీసీ డ్రైన్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో భాగంగా బాబామెట్టలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పట్టణాభివృద్ధిలో చేపడుతున్న పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, మున్సిపల్ డీఈ వంశీకృష్ణ , పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సక్రమంగా వైద్యసేవలు

● పీహెచ్‌ఎస్‌సీ వీవీఆర్ఎం రాజు



సమావేశంలో పాల్గొన్న ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు

విజయనగరం రూరల్:

ప్రజలకు వైద్యసేవలు సక్రమంగా అందించడానికి ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు కృషి చేయాలని రాకోడు పీహెచ్‌సీ పీహెచ్ ఎస్‌సీ వీవీఆర్ఎం రాజు అన్నారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల ఒకటి నుంచి సెప్టెంబర్ 9 వరకు మీజిల్స్, రూబిల్స్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే గ్రామాల్లో హైరిస్క్ కేసులను గుర్తించి అధికారులకు సమాచారం అందించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధులపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాదార్చన

విజయనగరం టౌన్: పట్టణంలోని శంకరమఠంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన నాదార్చన కార్యక్రమం ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ మండపాక రవి ఆలపించిన భక్తిగీతాలు అలరించాయి. చంద్రశేఖర సరస్వతి, దీక్షితార్, త్యాగరాజ, అన్నమయ్య, రామదాసు, తదితర వాగ్గేయకారుల కీర్తనలను ఆలపించారు. ఎమ్.శివకుమార్, సాకేత్ మృదంగంపై సహకారమందించారు. కార్యక్రమంలో శంకరమఠం కార్యదర్శి గంటి నరసింహమూర్తి, ప్రధానార్చకుడు సూర్యనారాయణమూర్తి, మఠం సభ్యులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు తొమ్మిది ఫిర్యాదులు

విజయనగరం గంటస్తంభం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి తొమ్మిది ఫిర్యాదులు అందాయి. ఫోన్‌కాల్స్ రిసీవ్ చేసుకున్న డీఆర్వో ఆర్ఎస్ రాజ్‌కుమార్ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'పెండింగ్ వేతనాలు చెల్లించాలి'

విజయనగరం కంటోన్మెంట్: ఈ పంచాయతీ ఆపరేటర్ల పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఆ సంఘ జిల్లా యూనిట్ గ్రీవెన్స్‌సెల్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. 2015 ఏప్రిల్, మే నెలలకు సంబంధించి కార్వీ డేటా మేనేజ్‌మెంట్ సంస్థ వేతనాలను ఇవ్వాల్సి ఉండగా రెండేళ్లు దాటిపోతున్నా నేటికి చెల్లించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.

దివ్యాంగురాలికి వీల్‌చైర్



వీల్‌చైర్ అందజేస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం గంటస్తంభం: దివ్యాంగురాలికి కలెక్టర్ వివేక్‌యాదవ్ ట్రై సైకిల్ అందజేశారు. విజయనగరం పట్టణం రౌతువీధికి చెందిన మామిడి ప్రియాంక తనకు వీల్‌చైర్ మంజూరు చేయాలని సోమవారం గ్రీవెన్స్‌సెల్‌లో కోరింది. దీంతో కలెక్టర్ స్పందిస్తూ వెంటనే రూ.4600 విలువగల వీల్‌చైర్‌ను అక్కడికక్కడే అందించారు. కార్యక్రమంలో డీఆర్వో ఆర్ఎస్ రాజ్‌కుమార్, విభిన్న ప్రతిభావంతులుశాఖ ఎ.డి సత్యనారాయణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సాక్షి
విజయనగరం | మంగళవారం | ఆగస్టు | 2017 | 1 |

Portal Updates:
www.sakshieducation.com
→ APPSC: Panchayat Secretary Main Exam Hall Tickets
→ 1102 Scientific Assistant Posts at Staff Selection Commission
→ MBA Programme (Evening) 2017 at OU, Hyderabad

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

స్వతంత్ర భారత తొలి గవర్నర్ జనరల్ ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీతో పాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
   1) వావిలాల గోపాలకృష్ణయ్య
   2) తెన్నేటి విశ్వనాథం
   3) అయ్యదేవర కాళేశ్వరరావు
   4) ఎర్నేని సుబ్రమణ్యం
2. కింది వాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
   1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
   2) గైడ్ టు జాగ్రఫీ
   3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ
3. 'ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్'ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
   1) 1784 2) 1786
   3) 1788 4) 1792
4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
   1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
   3) మీర్ మహబూబ్ అలీఖాన్
   4) మీర్ ఉస్మాన్ అలీఖాన్
5. కింది వాటిలో సరైన జత ఏది?
   1) కాకినాడ బాంబు కేసు – ప్రతివాది వెంకట భయంకరాచారి
   2) సీతానగర ఆశ్రమం – తూర్పుగోదావరి
   3) చిదంబరం పిళ్లై – తిరునల్వేలి కేసు
   4) పైవన్నీ సరైనవే
6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
   1) దేశీయకొండ పట్టణం
   2) వాలికొండాపురం
   3) బేతవోలు 4) రేవతీ ద్వీపం
7. ఎవరిని వివాహమాడడంతో 'ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్'కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
   1) కేథరిన్ 2) మేరీ
   3) ఇసబెల్లా 4) విక్టోరియా
8. పోర్చుగీసువారు గోవాను శ్రీ కృష్ణదేవరాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించారు?
   1) 1509 2) 1510
   3) 1515 4) 1527
9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
   1) లార్డ్ హెన్రీ హార్డింజ్
   2) చార్లెస్ మెట్‌కాఫ్
   3) లార్డ్ విలియం బెంటింక్
   4) లార్డ్ ఎల్లెన్‌బరో
10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె. కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశాడు?
   1) 1914 2) 1916
   3) 1918 4) 1920
11. 'మొదటి రౌండ్ టేబుల్' సమావేశాన్ని ప్రారంభించిన వారెవరు?
   1) రెండో చార్లెస్
   2) రెండో జేమ్స్ 3) ఐదో కింగ్ జార్జి
   4) మొదటి చార్లెస్
12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశాడు?
   1) 1806 2) 1816
   3) 1818 4) 1822
13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
   1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
   2) మాగంటి అన్నపూర్ణమ్మ
   3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
   4) యామినీ పూర్ణతిలకం
14. కింది వారిలో 'బొబ్బిలి యుద్ధం'తో సంబంధం లేని వారు?
   1) తాండ్ర పాపారాయుడు
   2) విజయరామరాజు
   3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్
15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారెవరు?
   1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
   2) ఎ.సి. మజుందార్
   3) మోతీలాల్ నెహ్రూ
   4) చిత్తరంజన్ దాస్
16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
   1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
   3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్
17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
   1) 1950 ఏప్రిల్ 18
   2) 1951 మే 16
   3) 1950 మే 16
   4) 1951 ఏప్రిల్ 18
18. గాంధీ–ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి 5) ఎక్కడ జరిగింది?
   1) వారణాసి 2) పూనా
   3) వార్ధా 4) ఢిల్లీ
19. 'రాజసౌధముల నగరం' అని దేన్ని పిలిచేవారు?
   1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
   3) జైపూర్ 4) కలకత్తా
20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
   1) మెహదీ నవాజ్‌జంగ్
   2) వినాయకరావు కొరాట్కర్
   3) దిగంబరరావు బిందూ
   4) జి.ఎస్. మేల్కోటి
21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
   1) హైదరాలీ 2) టిప్పు సుల్తాన్
   3) నిజాం అలీఖాన్ 4) సలాబత్ జంగ్
22. వందేమాతరం ఉద్యమ సమయంలో, 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
   1) యూకో బ్యాంక్
   2) ఆంధ్రా బ్యాంక్ 3) ఇండియన్ బ్యాంక్
   4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
   1) ఆధోని 2) ముండ్లపాడు
   3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ
24. 'స్వరాజ్' అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
   1) 1906 2) 1908
   3) 1909 4) 1910
25. 'యంగ్ బెంగాల్ ఉద్యమం' ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
   1) 1824 2) 1826
   3) 1828 4) 1832
26. కింది వారిలో 'మహర్షి' అనేది ఎవరి బిరుదు?
   1) మోతీలాల్ నెహ్రూ
   2) బులుసు సాంబమూర్తి
   3) సి. రాజగోపాలాచారి
   4) సి.ఆర్. దాస్
27. 'బెంగాల్ టైగర్' అని ఎవరిని పిలిచేవారు?
   1) రాబర్ట్ క్లైవ్
   2) లార్డ్ కారన్‌వాలిస్
   3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ
28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
   1) 1813 చార్టర్ చట్టం
   2) 1833 చార్టర్ చట్టం
   3) 1781 జుడికేచర్ చట్టం
   4) 1793 చార్టర్ చట్టం
29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్ దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశాడు?
   1) ఒడిశా 2) గుజరాత్
   3) మహారాష్ట్ర 4) బెంగాల్
30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?
   1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
   3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ
31. భారతదేశంలో 'విప్లవాల కేంద్రం' అని పిలిచే ప్రాంతం ఏది?
   1) దండి 2) చంపారన్
   3) మీరట్ 4) కాన్పూర్
32. 'షాబందర్' అధికారి విధి?
   1) అంతఃపుర విషయాలు
   2) విద్యా విషయాలు
   3) ఓడరేవు విషయాలు
   4) యుద్ధ విషయాలు
33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలి వెళ్లిపోయారు?
   1) 1954 2) 1959
   3) 1961 4) 1962
34. శిశిరకుమార్ ఘోష్ 'అమృతబజార్' పత్రికను ఎక్కడ నుంచి ప్రచురించారు?
   1) కలకత్తా 2) మద్రాస్
   3) బొంబాయి 4) కాన్పూర్
35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
   1) వెల్లస్లీ నిధి
   2) బెంటింక్ నిధి 3) మెట్కాఫ్ నిధి
   4) క్లైవ్ నిధి
36. పూనా ఒప్పందం అంటే..?
   1) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
   2) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
   3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాల వారికి కేటాయింపు
   4) షెడ్యూల్ కులాల వారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం
37. కింది వాటిలో సరైన జత ఏది?
   1) యానాం – ఫ్రెంచ్
   2) గోవా – పోర్చుగీసు
   3) పులికాట్ – డచ్చి
   4) పైవన్నీ సరైనవే
38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
   1) సి. రాజగోపాలాచారి
   2) లార్డ్ మౌంట్‌బాటెన్
   3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
   4) కె.ఎం. ఫణిక్కర్
39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
   1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
   3) సికిందర్ లోడి 4) ఇబ్రహీం లోడి
40. దాదాభాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
   1) ది లండన్ ఇండియన్ సొసైటీ
   2) ఇండియన్ అసోసియేషన్
   3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
   4) లండన్ పార్సీ సొసైటీ
41. అనిబిసెంట్ 'దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలి'గా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
   1) 1905 2) 1907
   3) 1910 4) 1912
42. 'పాలేరు' అనే నాటకం రాసిందెవరు?
   1) ఎండ్లూరి సుధాకర్
   2) కత్తి పద్మారావు
   3) బొజ్జా తారకం
   4) బోయి భీమన్న
43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
   1) పోర్చుగీసువారు
   2) డచ్చివారు 3) బ్రిటిషర్లు
   4) ఫ్రెంచ్‌వారు
44. కింది వాటిలో సరికాని జత ఏది?
   1) ప్రఫుల్ల చంద్రరాయ్ – బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
   2) కామన్‌వీల్ పత్రిక – అనిబిసెంట్
   3) ప్రాచ్య కళల అధ్యయనం కేంద్రం – అవనీంద్రనాథ్ ఠాగూర్
   4) రిప్పన్ కళాశాల స్థాపన – డబ్ల్యు.సి. బెనర్జీ
45. పోర్చుగీసువారితో పాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
   1) హ్యూజినాట్స్
   2) ప్యూరిటన్లు 3) టాబరెట్లు
   4) జెస్యూట్లు
46. మైఖేల్ మధుసూదన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
   1) కన్నడ
   2) బెంగాలీ
   3) పంజాబీ
   4) ఒరియా
47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
   1) మొదటి షా ఆలం
   2) బహదూర్‌షా జాఫర్
   3) ఔరంగజేబు
   4) షాజహాన్
48. 'అమర్ సోనార్ బంగ్లా...' గీతాన్ని రాసిన వారెవరు?
   1) మైఖేల్ మధుసూదన్ దత్
   2) ముల్కరాజ్ ఆనంద్
   3) దీనబంధు మిత్ర
   4) రవీంద్రనాథ్ ఠాగూర్
49. ఇంగ్లండ్‌లో ఉన్న 'ఇండియన్ హౌస్' ఎవరి కార్యాలయం పేరు ?
   1) ఎస్.ఎ. డాంగే 2) వి.డి. సావర్కర్
   3) దాదాభాయ్ నౌరోజీ
   4) శ్యాంజీ కృష్ణవర్మ
50. 1930లో 'ముస్లిం లీగ్' వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
   1) పాట్నా 2) అలహాబాద్
   3) లాహోర్ 4) ఢాకా
51. 'కలకత్తా చీకటి గది' ఉదంతంనాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
   1) వన్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
   3) వాట్సన్ 4) డ్రేక్
52. కింది వాటిలో సరైన జత ఏది?
   1) రామ్‌గఢ్ ఐఎన్‌సీ – 1940
   2) సేనాపతి బాపట్ – అభినవ భారత్
   3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య – పల్లిపాడు ఆశ్రమం
   4) పైవన్నీ సరైనవే
53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
   1) 1764 అక్టోబర్ 22
   2) 1791 నవంబర్ 16
   3) 1757 ఆగస్టు 12
   4) 1765 జూన్ 20
54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
   1) రామ్సేమాక్ డోనాల్డ్
   2) లాయిడ్ జార్జి 3) గ్లాడ్‌స్టోన్
   4) స్టాన్లీ బాల్డ్విన్
55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
   1) లాంగల్ 2) ది సోషలిస్ట్
   3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4	2) 3	3) 1	4) 1	5) 4
6) 2	7) 1	8) 2	9) 1	10) 2
11) 3	12) 3	13) 3	14) 4	15) 4
16) 2	17) 4	18) 4	19) 4	20) 3
21) 2	22) 3	23) 4	24) 1	25) 1
26) 2	27) 4	28) 3	29) 2	30) 2
31) 4	32) 3	33) 1	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 3	40) 1
41) 2	42) 4	43) 1	44) 4	45) 4
46) 2	47) 3	48) 4	49) 4	50) 2
51) 4	52) 4	53) 1	54) 2	55) 2

What is the average speed of..



B. Ravipal Reddy
Director, SIGMA, Hyderabad.

TIME AND DISTANCE

"Time and Distance" is important topic for bank exams and other competitive exams. Here formulas, units and unit's conversion are important topics.

1. Formulas

The sound system in cinema theatre is 'DTS'. It is very is to remember.

$D = T \times S$

$T = \frac{D}{S}$; $S = \frac{D}{T}$

D- Distance; T- Time, S-Speed

2. Units

If Distance in km and Time in hours then Speed should be in: km/hr

If Distance in meters and Time in sec. then Speed should be in: m/sec

3. Units conversion

1 km = 1000 m

1 hr = 3600 sec

To convert speed from km/hr to m/sec, multiply by $\frac{5}{18}$

To convert speed from m/sec to km/hr, multiply by $\frac{18}{5}$

4. If a person travelled two equal distances at 'x' km/hr and 'y' km/hr, then his average speed $= \frac{2xy}{x+y}$

5. If a person travelled three equal distances at 'x' km/hr, 'y' km/hr and 'z' km/hr, then his average speed $= \frac{3xyz}{xy+yz+zx}$

6. If a person travelled two or more than two equal or unequal distances with different speeds, then his average speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$

7. If two persons A and B start at the same time from two points P and Q towards each other and after crossing they take T_1 and T_2 hours in reaching Q and P respectively, then

A's Speed : B's Speed $= \sqrt{T_2} : \sqrt{T_1}$

8. If the time taken is constant, the distance travelled is proportional to the speed, that is, more the speed more the distance travelled in the same time.

9. If the speed is constant, the distance travelled is proportional to the time taken, that is, more the distance travelled, more the time taken at the same speed.

10. If the distance travelled is constant, the speed is inversely proportional to the time taken, that is , more the speed, less the time taken for the same distance travelled.

EXAMPLES

BANK
POs, Clerks
Special
Quantitative Aptitude

1. A car covers a distance of 816 km in 12 hours. What is the speed of the car?

1) 60 km/hr 2) 62 km/hr
3) 64 km/hr
4) Can't be determined
5) None of these

Sol: Speed $= \frac{816}{12} = 68$ km/ hr

Ans: 5

2. A car travels a distance of 75 km at the speed of 25 km/hr. It covers the next 25 km of its journey at the speed of 5 km/hr and the last 50 km of its journey at the speed of 25 km/hr. What is the average speed of the car?

1) 40 km/hr 2) 25 km/hr
3) 15 km/hr 4) 12.5 km/hr
5) None of these

Sol: Time taken to cover first 75 km of distance $= \frac{75}{25} = 3$ hrs

Time taken to cover next 25 km of distance $= \frac{25}{5} = 5$ hrs

Time taken to cover last 50 km of its journey $= \frac{50}{25} = 2$ hrs

Average Speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$

$= \frac{75+25+50}{3+5+2}$

$= \frac{150}{10} = 15$ km/hr

Ans: 3

3. The speed of truck is $\frac{1}{3}$rd of the speed of a train. The train covers 1230 km in 5 hours. What is the speed of the truck?

1) 85 km/hr 2) 82 km/hr
3) 81 km/hr 4) 87 km/hr
5) None of these

Sol: The speed of the train

$= \frac{1230}{5} = 246$ km/hr

The speed of the truck

$= \frac{1}{3} \times 246 = 82$ km / hr

Ans: 2

4. The average speed of a bus is 2½ times the average speed of a tractor. The tractor covers 336 km in 21 hours. How much distance will the bus cover in 12 hours?

1) 380 km 2) 440 km
3) 360 km 4) 460 km
5) None of these

Sol: The speed of the tractor

$= \frac{336}{21} = 16$ km/hr

The speed of the bus

$= \frac{5}{2} \times 16 = 40$km/hr

The bus covered distance in 12 hours = 12 × 40 = 480 km

Ans: 5

5. A man walks at the speed of 4 km/hr and runs at the speed of 8 km/hr. How much time will the man require to cover a distance of 24 km, if he completes half of his journey (12 km) walking and half of his journey running?

1) 3 hours 2) 6 hours
3) 12 hours 4) 5 hours
5) None of these

Sol: The time of first half of his journey $= \frac{12}{4} = 3$ hours

The time of second half of his journey $= \frac{12}{8} = 1\frac{1}{2}$ hours

The time for total journey

$= 3 + 1\frac{1}{2} = 4\frac{1}{2}$ hours

Ans: 5

6. What is the respective ratio between the speed of train and speed of a car, if the car covered 364 km in 7 hours and the train covered 195 km in 3 hours?

1) 5 : 4 2) 4 : 5
3) 13 : 5 4) 5 : 13
5) None of these

Sol: The required ratio

$= \frac{195}{3} : \frac{364}{7} = 65 : 52 = 5 : 4$

Ans: 1

7. A tourist bus covers a distance of 522 km at the speed of 58 km/hr in 11 hours. If the bus halted at a tourist spot in the middle of the journey, for how much time did it halt?

1) 30 minutes 2) 1 hour
3) 1 hr 30 minutes
4) 2 hours
5) None of these

Sol: The time for total journey (without halting) $= \frac{522}{58} = 9$ hours

The time for total journey (with halting) = 11 hours

The tourist bus halted time = 11 − 9 = 2 hours

Ans: 4

Previous questions from different bank exams

1. The average speed of a bus is three-fifth of the average speed of a car which covers 3250 km in 65 hours. What is the average speed of the bus?

1) 30 km/hr 2) 20 km/hr
3) 35 km/hr 4) 36 km/hr
5) None of these

Sol: The average speed of the car

$= \frac{3250}{65} = 50$ km/hr

The average speed of the bus

$= \frac{3}{5} \times 50 = 30$ km/hr

Ans: 1

2. Two children A and B start running from the same points P along a circular path in opposite directions. The radius of the circular path is 14 meter. B's speed is 9 meter per minute and the two children meet each other after 4 minutes. What was A's speed in meters per minutes?

1) 12 2) 14
3) 11 4) 13
5) None of these

Sol: The circumference of the circular path

$= 2\pi r = 2 \times \frac{22}{7} \times 14 = 88$ meters

Distance covered by B = T× S = 4 × 9 = 36 meters

Remaining path to covered by A = 88 − 36 = 52 meter

So, A covers the distance 52 meter in 4 minutes

A's speed $= \frac{52}{4} = 13$m/min.

Ans: 4

3. A car travels a distance of 45 km at the speed of 15 km/hr. It covers the next 50 km of its journey at the speed of 25 km/hr and the last 25 km of its journey at the speed of 10 km/hr. What is the average speed of the car?

1) 40 km/hr 2) 24 km/hr
3) 15 km/hr 4) 18 km/hr
5) None of these

Sol: Time for first 45 km $= \frac{45}{15} = 3$hrs

Time for next 50 km $= \frac{50}{25} = 2$ hrs

Time for last 25 km $= \frac{25}{10} = 2.5$hrs

The average speed:

$= \frac{\text{Total distance}}{\text{Total Time}}$

$\frac{45+50+25}{3+2+2.5} = \frac{120}{7.5} = 16$ km/hr

Ans: 5

4. A car reached Raipur from Somgarh in 35 minutes with an average speed of 69 km/hr. If the average speed is increased by 36 km/hr, how much time will it take to cover the same distance?

1) 24 min. 2) 27 min.
3) 23 min. 4) 29 min.
5) None of these

Sol: Speed = 69 km/hr

Time = 35 minutes $= \frac{35}{60}$ hours

Distance $= \frac{35}{60} \times 69$ km/hr

Second case Speed = 69 + 36 = 105 km/hr

Second case time

$= \frac{35}{60} \times 69 \times \frac{1}{105} = \frac{23}{60} = 23$ minutes

Ans: 3

5. A person travelled from his house to office at 15 km/hr and office to house at 60 km/hr. The time for total journey is 30 minutes. Then find the distance between house and office?

1) 6 km 2) 12 km
3) 18 km 4) 24 km
5) None of these

Sol: His average speed

$= \frac{2 \times 15 \times 60}{15+60}$

$= \frac{1800}{75} = 24$ km/hr

Time = 30 minutes = ½ hr

Total distance (house to office and office to house) = ½ × 24 = 12 km

The distance between house and office $= \frac{12}{2} = 6$ km.

Ans: 1

6. A person travelled from house to office at 3 km/hr and reached his office 9 minutes late, next day he travelled from house to office at 4 km/hr and reached 6 minutes early. Find the distance between house and office?

1) 3 km 2) 5 km
3) 4 km 4) 3 ½ km
5) None of these

Sol: 1st day:

Let Distance = x km

Speed = 3 km/hr

Time $= \frac{x}{3}$ hrs

2nd day:

Distance = x km

Speed = 4 km/hr

Time $= \frac{x}{4}$ hrs

The time difference in 2 days = 9 + 6 = 15 minutes

$= \frac{15}{60}$ hrs = ¼ hrs

According to the question

$\frac{x}{3} - \frac{x}{4} = \frac{1}{4}$

$4x - 3x = 3$

$x = 3$ km

Ans: 1

పూరించండి

కింద ఉన్న జంతువుల పేర్లు వాటికి ఎదురుగా ఉన్న ఖాళీలలో పూరించండి



G _ _ B _ _ _


_ O _ _ E

_ E _

R _ _ _ _ _ E _

_ _ _ K

దారి చూపండి..!



ఔనా!



మన కనురెప్పలపై సగటున 550 వెంట్రుకలు ఉంటాయి



ప్రాచీన ఈజిప్టులో పిల్లిని ప్రమాదవశాత్తూ చంపినా ఉరిశిక్ష విధించేవారు



చదరంగం పుట్టింది మనదేశంలోనే. కాలక్రమంలో విశ్వమంతా వ్యాప్తిచెందింది.



ప్రపంచవ్యాప్తంగా అపరిశుభ్ర నీటి కారణంగా ఏటా 34 లక్షల మంది మరణిస్తున్నారు

నాన్నా చెప్పవా?

రాబీస్ వ్యాధి కుక్కలు కరిస్తేనే వస్తుందా?



లూయిపాశ్చర్ అనే శాస్త్రవేత్త క్రీ.శ.1885లో రాబీస్ వ్యాధికి టీకా మందుని కనిపెట్టడానికి ముందు ఈ ప్రపంచాన్ని గడగడలాడించిన వ్యాధుల్లో రాబీస్ ఎన్‌సెఫిలిటీస్ వ్యాధి కూడా ఒకటి. ఇది ఒకానొక వైరస్ ద్వారా వస్తుంది. ఈ వైరస్‌ని కలిగి ఉండే కుక్కలు మనుషులను కరిచినప్పుడు, కొరికినప్పుడు అయిన గాయాల ద్వారా వ్యాధికి సంబంధించిన వైరస్‌లు మనుషుల శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఆ తరువాత గాయం ఉన్న చోట ఉండే నాడీకణాల ద్వారా కేంద్ర నాడీమండలంలోకి చేరుకుని, శరీరంలోని అన్ని నాడుల్లోకి వైరస్ వ్యాపిస్తుంది. ఆ తరువాత దాదాపుగా మన శరీరంలోని ప్రతి అవయవం పైన వైరస్ తన ప్రభావాన్ని చూపిస్తుంది. వ్యాధి ఎంత కాలానికి మొదలవుతుంది అనేది కుక్క కరిచిన ప్రదేశంపై ఆధారపడి ఉన్నప్పటికి సాధారణంగా 8 వారాలలో వ్యాధి లక్షణాలు కనిపించడం మొదలవుతాయి. కుక్క కరిచిన చోట నొప్పి, దురదతో మొదలై క్రమక్రమంగా తలనొప్పి, వాంతులు, విరోచనాలు వంటి పలు దశలను దాటి, వివిధ రకాల మానసిక వైకల్యాలు, భయాలు మొదలవుతాయి. ముఖ్యంగా రాబీస్ వ్యాధి వచ్చిన వ్యక్తులు నీరన్నా, నీటి చప్పుడన్నా హడలిపోతారు. వ్యాధి బాగా ముదిరాక గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యవస్థకు పక్షపాతం వచ్చి వ్యాధిగ్రస్తుడు చనిపోతాడు. రాబీస్ వ్యాధి కుక్కల ద్వారానే కాక కోతులు, గబ్బిలాలు, రకూన్స్, నక్కలు, తోడేళ్లు, ముంగిసలు, ఇంకా ఇతర మాంసాహార వన్య ప్రాణుల ద్వారా కూడా మనుషులకు సంక్రమించవచ్చు. ఇలాంటి జంతువులు ఏవి కొరికినా వాటి ద్వారా కూడా రాబీస్‌వ్యాధి వచ్చే అవకాశం టుంది. అయితే పాములు, తాబేళ్లు, ఉడుతలు, కుందేళ్లు, తేనెటీగలు, పక్షులు వంటి కొన్ని జంతువులు మాత్రం రాబీస్ వ్యాధికారక క్రిమి వాహకాలుగా ఉండవు.


జవాబులు: Ans: gobbler, goose, hen, rooster, duck

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి.






పక్కన ఉన్న నాలుగు నీడల్లో ఇక్కడ ఉన్న కుందేలు బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి.



బొమ్మను గీయండి - రంగులు వేయండి

కింద ఉన్న బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి. రంగులు వేయండి.



చుక్కలు కలపండి - రంగులు వేయండి







హీరోహీరోయిన్ల మధ్య ఓ సన్నివేశం

కొట్యాడలో...
'బాబాయణం' లఘు చిత్రం

లక్కవరపుకోట మండలం కొట్యాడ గ్రామం సమీపంలోని డాల్ఫిన్ రిసార్ట్స్‌లో సన్ ఇంటర్నేషనల్ ఫిలిమ్స్ బ్యానర్‌పై 'బాబాయణం' లఘు చిత్రం చిత్రీకరణ సోమవారం జరిగింది. మల్లాది విజయ్ దర్శకత్వం వహించారు. హీరో హీరోయిన్లుగా శివ, నీహారికలు నటిస్తున్నారు. ఈ సందర్భంగా కొన్ని ప్రేమ దృశ్యాలను చిత్రీకరించారు. అన్ని బంధాలకన్నా వివాహ బంధం గొప్పదనే అంశాన్ని ఆధారంగా చేసుకొని చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు దర్శకుడు తెలిపారు. చిత్రంలో చంద్రశేఖర్, రమేష్‌యాదవ్, భూషణం, ఎంఎం ప్రసాద్, గణేష్, రమ్యశ్రీ, హనీ తదితరులు నటిస్తున్నారు.

- లక్కవరపుకోట

ఖరీఫ్ ఆశాజనకంగా లేదు..

- ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు రూపొందించండి
- వ్యవసాధికారులకు కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశం



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

విజయనగరం గంటస్తంభం:

ఖరీఫ్ సీజన్ జిల్లాలో ఆశాజనకంగా లేదు.. జూన్, జూలై నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు.. మరో పదిరోజుల పాటు వర్షాభావం కొనసాగితే ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులతో కలెక్టరేట్‌లో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం మండలాధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షించారు. ఆరుతడి పంటలు వేయడం, అవసరమైనచోట రెయిన్‌గన్‌లు వినియోగించి పంటలను కాపాడం వంటి అవకాశాలు పరిశీలించాలని వ్యవసాయశాఖ జేడీ లీలావతికి సూచించారు. జిల్లాలో ఖరీఫ్ తొలి రెండు నెలల్లో తక్కువ వర్షాలు పడ్డాయని, మరికొన్ని రోజులుగా వర్షాలు లేనందున నారుమళ్లు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆమె కలెక్టర్‌కు వివరించారు. వరిస్థానంలో అపరాలు, స్వల్ప కాలిక పంటలను వేసేందుకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. జిల్లాలో రూ.368 కోట్లు రుణాలను రైతులకు ఇచ్చినట్లు ఎల్‌డీఎం గురవయ్య తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కౌలురైతులకు కార్డులు జారీ, రుణాలు జారీ సంతృప్తికరంగా లేదని పెదవి విరిచారు. ఉపాధి వేతనదారుల సమాచారాన్ని ఆధార్, ఆంధ్రాబ్యాంకు ఖాతాలతో అనుసంధానం చేసేందుకు ఆగస్టు ఒకటో తేదీ నుంచి 10వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ఉపాధిహామీ పథకం సిబ్బందితో కూడిన బృందాలు గ్రామాలకు వెళ్లి సమాచారం సేకరించాలన్నారు. వనం-మనం కార్యక్రమాన్ని సంవత్సరం పొడవునా నిర్వహించాలని, దీనికి మండలస్థాయిలో శాఖలవారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి శనివారం అన్ని ప్రభుత్వశాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటాలన్నారు. ఆర్‌అండ్‌బీశాఖ ఆధ్వర్యంలో రోడ్లుకు ఇరువైపులా 880 కిలోమీటర్ల మేరకు మొక్కలు నాటాలని నిర్ణయించామని, శ్రమశక్తి సంఘాలతో వీటికి గోతులు తీయించాలన్నారు. పంచాయతీలకు మంజూరైన 14వ ఆర్థిక సంఘం నిధులతో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు సౌకర్యాలు కల్పించాలన్నారు. నాలుగో విడత జన్మభూమిలో వచ్చిన వినతుల్లో ఇంకా 2,259 పరిష్కరించాల్సి ఉందన్నారు. జిల్లాలో ఇళ్లులేని వారందరికీ రానున్న రెండేళ్లలో నిర్మించేందుకు లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఇళ్లు లేనివారిని గుర్తించాలి

- ఆగస్టు 1 నుంచి 10 వరకు గ్రామసభలు నిర్వహించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్

విజయనగరం గంటస్తంభం: ప్రజాసాధికార సర్వేలో చాలా మందికి ఇళ్లు లేవని తేలిందని, వారి వివరాలు ఒకసారి పరిశీలించి నిర్ధారణ చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్, ఇతర అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. దీనికోసం ఈ నెల ఒకటో తేదీ నుంచి 10వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. అమరావతిలో తన కార్యాలయం నుంచి సోమవారం కలెక్టర్, ఎస్పీలతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమంగా సరిహద్దు రాష్ట్రాలకు తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బెల్ట్‌షాపులు రద్దుపై కఠినంగా వ్యవహరించాలని, వారికి మద్యం సరఫరా చేసే దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలన్నారు. జన్మభూమి, మీకోసం కార్యక్రమాల్లో వచ్చిన వినతులు సత్వరం పరిష్కరించాలన్నారు. జాతీయరహదారి, రైల్వే ప్రాజెక్టులకు, రోడ్ల విస్తర్ణ పనులకు సంబంధించిన భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. ఎం.ఆర్.టీకాతో రెండు వ్యాధులను నివారిద్దామని, ఆగస్టు ఒకటో తేది నుంచి నిర్వహించనున్న తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ ఇసుక పాలసీ ప్రకారం రవాణా చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎస్పీ పాలరాజు, ఏఎస్పీ అప్పలనాయుడు, సీపీవో విజయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు బలిజిపేట విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బలిజిపేట రూరల్: రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టులో బలిజిపేట ఉన్నత పాఠశాల విద్యార్థి పి.ఈశ్వరరావు చోటు సంపాదించాడు. ఇటీవల విజయనగరం రాజీవ్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అండర్-14 విభాగం వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాడు. రాష్ట్ర జట్టుకు అర్హత సాధించాడు. విద్యార్థిని పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం హాలీమున్నీసా, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీడీ శ్రీనివాసరావు, జి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కరాటే క్రీడాకారులకు శిక్షణ



ఎన్ఎస్ఎఫ్ శిక్షణ పొందిన విద్యార్థులు

కొత్తవలస రూరల్: నేషనల్ స్పోర్ట్స్ కరాటే-డో ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన 31 మంది కరాటే క్రీడాకారులకు ఎన్ఎస్ఎఫ్ (నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్)లో ఒకరోజు శిక్షణ ఇచ్చారు. డో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్‌కుమార్, విజయనగరం జిల్లా ఇన్‌చార్జి ఎం.త్రినాథరావు అధ్యక్షతన కొత్తవలస మండలం అప్పన్నపాలెం జిందాల్ భారతీ విద్యామందిర్‌లో శిక్షణ శిబిరం ఆదివారం సాగింది. దేశంలో ఎన్ని మార్షల్ ఆర్ట్స్ ఉన్నా ఎన్ఎస్ఎఫ్ శిక్షణ లేనిదే కరాటేలో ముందుకు సాగలేరని నిర్వాహకులు పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి శిక్షణను వచ్చేనెలలో అనంతపూర్‌లో నిర్వహిస్తారన్నారు. ఇందులో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.4,500 చొప్పున ఏడాది వరకు మెరిట్ స్కాలర్ షిప్ వస్తుందన్నారు.

జిల్లా ఎన్ఎస్ఎఫ్ కమిటీ ఎంపిక

విజయనగరం జిల్లా నేషనల్ స్పోర్ట్స్ ఫేడరేషన్ రాష్ట్ర ఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఒలింపిక్ అర్హత నూతన కమిటీని ఎంపిక చేశారు. జిల్లా ఇన్‌చార్జిగా ఎం.త్రినాథరావు, అధ్యక్షుడిగా జె.అప్పారావు, కార్యదర్శిగా ఎం.సుధీర్‌బాబు, సంయుక్త కార్యదర్శిగా ఎల్.సురేష్, ట్రెజరర్‌గా ఎం.ఎన్.ప్రసాద్‌లు ఎంపికయ్యారు. చివరిగా శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు అందజేశారు.

సౌత్‌జోన్ చాంపియన్‌గా కోరుకొండ సైనిక స్కూల్



క్రీడా విజేతలతో అధికారులు, ఉపాధ్యాయులు

విజయనగరం రూరల్: ఆలిండియా సైనిక పాఠశాలల క్రీడా పోటీల్లో సౌత్‌జోన్ క్రీడా చాంపియన్‌షిప్‌ను కోరుకొండ సైనిక పాఠశాల విద్యార్థులు కై వసం చేసుకున్నారని ప్రిన్సిపాల్, కల్నల్ రుద్రాక్ష అత్రి తెలిపారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాలలో సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 24 నుంచి 28 వరకు భువనేశ్వర్‌లో నిర్వహించిన సౌత్ జోన్ క్రీడా పోటీల్లో కోరుకొండ, కలికిరి(ఆంధ్రప్రదేశ్), అమరావతి నగర్ (తమిళనాడు), భువనేశ్వర్ (ఒడిశా), ఖజకూడమ్ (కేరళ), కొడుగు, బీజాపూర్ (కర్ణాటక) సైనిక పాఠశాలలు పాల్గొన్నాయన్నారు. క్రీడా పోటీలు జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగంలో నిర్వహించారన్నారు. ఫుట్‌బాల్, హాకీ, బాస్కెట్‌బాల్ క్రీడా పోటీల్లో కోరుకొండ సైనిక పాఠశాల విద్యార్థులు ఆధిపత్యం ప్రదర్శించారన్నారు. సీనియర్ విభాగంలో బాస్కెట్‌బాల్, వాలీబాల్ పోటీల్లో విజయం సాధించారన్నారు. హిందీ, ఇంగ్లిష్‌లో నిర్వహించిన డిబేట్‌తో పాటు క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచి చాంపియన్‌షిప్ సాధించారన్నారు. సైనిక పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించగలరని నిరూపించారన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధికారులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎల్ మంజూరు

పార్వతీపురం టౌన్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఫ్యాప్టో-జాక్టో సంఘాల పిలుపు మేరకు పదోతరగతి మూల్యాంకనాన్ని బహిష్కరించిన రోజులకు క్యాజువల్ లీవ్ మంజూరు చేయడంపై ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సెలవు మంజూరు చేస్తూ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యానాథ్‌దాస్ ఉత్తర్వులు విడుదల చేశారని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు.

ఉత్తరాంధ్రలో సినీ పరిశ్రమను విస్తరింపజేస్తాం

చీపురుపల్లి రూరల్: ఉత్తరాంధ్రా జిల్లాల్లో సినీ పరిశ్రమను విస్తరింపజేసేందుకు తన వంతు కృషిచేస్తానని దర్శకుడు పీసీ ఆదిత్య అన్నారు. విజయనగరం జిల్లాలో నిర్మించనున్న సినిమాకు సంబంధించి కర్లాంలో అనువైన ప్రదేశాలను చూడటానికి సోమవారం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సినీరంగంలో ఉత్తరాంధ్ర బాగా వెనుకబడి ఉందన్నారు. తన సినిమాను పూర్తిగా విజయనగరం జిల్లాలోని పరిసరాల్లో తెరకెక్కిస్తానన్నారు. ఈ సినిమాలో కర్లాం గ్రామానికి చెందిన ఇద్దరికి అవకాశం కల్పించానన్నారు. హీరోల్లో ఒకరిగా ఉమాశంకర్‌ను, ప్రధాన పాత్రలో నటిం చేందుకు నేతేటి బాలసుబ్రహ్మణ్యశర్మను ఎంపిక చేశామన్నారు. డ్రగ్స్ తీసుకోవడం, ఇంటర్నెట్‌లలో అశ్లీల చిత్రాలు చూసి యువ త చెడు దారి పడుతోందన్నారు. దీనినే ప్రధానాంశంగా సినిమా నిర్మిస్తానని చెప్పారు. ఆయన వెంట సహాయ దర్శకుడు శంకర్ ఉన్నారు.

సినీ ప్రముఖులను టార్గెట్ చేయటం సరికాదు: డ్రగ్స్ వ్యవహారంలో సిట్ చేపడుతున్న విచారణ కేవలం సినీరంగానికే పరిమితం చేయడం సరికాదని దర్శకుడు ఆదిత్య అన్నారు. సిట్‌కు పట్టుబడ్డ కెల్విన్‌తో ఆన్‌లైన్‌లో 248 నంబర్లు ఉన్నాయని, వారిలో కేవలం 12 మంది ప్రముఖలనే టార్గెట్ చేయడం సరికాదన్నారు. సిట్ విచారణను ఎదుర్కొంటున్న వారి కుటుంబాలు ఎంతో మానసిక క్షోభను అనుభవిస్తున్నాయని అన్నారు.

'పండగా'గస్టు



ఆడపడుచులు భక్తి శ్రద్ధలతో జరుపుకొనే వరలక్ష్మీ వ్రతం.. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణిమ.. తీయని స్నేహానికి నిదర్శనమైన స్నేహితుల దినోత్సవం.. దేశాన్ని దాస్య శృంఖలాల నుంచి తెంచిన దినమైన పంద్రాగస్టు.. గోకుల కృష్ణుని జన్మాష్టమి. విఘ్నాధిపతి గణేశుని చవితి.. ఒకటా రెండా.. పండగలే పండగలు.. ఆగస్టు నెలను ముంచెత్తనున్నాయి. ఆధ్యాత్మిక పరిమళాలు పంచనున్నాయి. మంగళ గౌరీ వ్రతం నుంచి మాతృభాషా దినోత్సవం వరకు విశిష్ట పర్వదినాలు ఆగస్టు నెలను 'పండగాగస్టు'ను చేయనున్నాయి.

- ఆగస్టులో పండగలే పండగలు
- వరస పర్వదినాలతో పరవశం

శుభ 'మంగళం'

శ్రావణ శుద్ధ పాడ్యమి నుంచి అమావాస్య వరకూ నెల రోజుల్లో ప్రతి మంగళవారం మంగళ గౌరీవ్రతాన్ని మహిళలు జరుపుకోవడం ఆనవాయితీ. మొదటి మంగళవారాన్ని (ఈసారి ఆగస్టు 1న) విధిగా పరిగణించి పూజలు చేయనున్నారు. అష్టలక్ష్మీ పూజ చేసి ప్రసాదంగా పుణ్య స్త్రీలకు గింజ ధాన్యాలైన శనగలను అందజేయడం అనవాయితీ. పసుపు, కుంకుమలు చల్లగా ఉండాలని నోములు నోచుకుంటారు.

వరాలిచ్చే లక్ష్మి



శ్రావణమాసంలో రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకొంటారు. ఇది ఈ ఏడాది ఆగస్టు 4న రానుంది. లక్ష్మిని కొలిస్తే మాంగల్య బలంతో పాటు అష్టైశ్వర్యాలు దక్కుతాయని మహిళలు విశ్వసిస్తారు. ఆ రోజున మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో పూజలు చేస్తారు. దేవతామూర్తుల ఆలయాలను దర్శించి దీవెనలు పొందుతారు.

తేనెకన్నా తీయనిది.. తెలుగు భాష

– విజయనగరం మున్సిపాలిటీ



తెలుగు భాషకు వెయ్యేళ్లకు పైగా పాచీన చరిత్ర ఉంది. మానవ మస్తిష్కానికి జ్ఞానాన్ని చేర్చే వాహకం భాష. భౌతిక ప్రపంచాన్ని శాస్త్రీయంగా అర్థం చేసుకునేందుకు మాతృభాష సరైంది. జన్మనిచ్చిన స్త్రీమూర్తిని అమ్మ అని పిలవడంలో ఉన్న తియ్యదనం మామ్ అనడంలో ఉండదు. ఫ్యాషన్ కోసమో పొరుగువారి మెప్పు కోసమో ఆంగ్ల భాషలోనే అధికంగా మాట్లాడటం సరికాదని గుర్తు చేసేందుకైనా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాల్సిందే.

పార్వతి తనయ గణాధిప..



వినాయక చవితికి సిద్ధమవుతున్న బొజ్జ గణపయ్య ప్రతిమలు

భాద్రపద శుద్ధ చవితి రోజున వినాయక చవితిని ఈ ఏడాది ఆగస్టు 25న జరుపుకొంటారు. గణేశ్ నవరాత్రులు జరగని పల్లె, పట్టణం కనిపించవు. పిల్లల సందడికి పట్టపగ్గాలుండవు. ఏ వీధిని చూసినా గణేశ్ నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతాయి.


సోదర బంధం



రాఖీ పౌర్ణమి కోసం రాఖీల విక్రయం

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన పండుగ రాఖీ పౌర్ణమి. తోడబుట్టిన సోదరిని అక్కున చేర్చుకుని ప్రతిగా చేతికి రాఖీ కట్టించుకునే ఈ పండుగ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ఆవిష్కరిస్తుంది.

గోవిందుడు అందరివాడే..



ఆధునికత ఎంత పెరిగినా కార్పొరేట్, ప్రైవేట్ ప్రభుత్వ సంస్థల్లోనూ శ్రీకృష్ణ జన్మాష్టమిని ఘనంగా నిర్వహిస్తున్నారు. కారణం ఉట్టి కొట్టే ఉత్సవంలో క్రీడ, ఆధ్యాత్మికం, ఉల్లాసం, వినోదం మేళవించడమే. ఉట్టిలో అమర్చిన పుణ్య ప్రసాదాన్ని వ్యవసాయ క్షేత్రంలో చల్లితే పంటలు బాగా పండుతాయన్న నమ్మకం కూడా ఉంది. పల్లె పట్టణం తేడా లేకుండా ఉట్టి కొట్టే ఉత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు.

15న స్వాతంత్ర్య దినోత్సవం



ఆంగ్ల సంకెళ్ల నుంచి భరతమాత విముక్తి పొందిన రోజు. ఎందరో త్యాగధనుల కృషికి స్వాతంత్ర్య వాయువులు ప్రసాదించిన రోజు.. ఆగస్టు 15. ఆ రోజు జాతి, మత, కుల, ప్రాంత, భాషా భేదాలకతీతంగా భారతీయులంతా స్వాతంత్ర్య దినోత్సవాన్నిజరుపుకొంటారు. వాహనాలకు జాతీయ పతాకాలను కట్టి దూసుకుపోతారు. ప్రతి ఇల్లు, కార్యాలయంపై జాతీయ జెండా రెపరెపలాడుతుంది.

చల్లని పోలేరమ్మ



శ్రావణ మాసంలో అమావాస్య రోజున (ఈ ఏడాది ఆగస్టు 21న) పోలేరమ్మ వారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మవారికి ప్రత్యేకంగా కంద మొక్కకు పూజ చేసి మెడలో పసుపు కొమ్ము ధరిస్తే సర్వ సౌభాగ్యాలు కలుగుతాయన్నది నమ్మకం. ఆ రోజున పోషక విలువలున్న ఆహారాన్ని మహిళలు తీసుకునే ప్రక్రియ ఈ పండగలో ఉంది. తొమ్మిది రకాల కాయగూరలతో పులుసు వండుకుని భోజనం చేస్తారు. పనస ఆకులో ఇడ్లీ పిండి వేసి ఆవిరి కుడుముగా చేసి తినడం పలు ప్రాంతాల్లో ఆచారంగా ఉంది. కోనసీమలోని అమలాపురం, అంబాజీపేట ప్రాంతాల్లో పొట్టెక్కలు పేరుతో నేటికీ హోటళ్లలో విక్రయిస్తున్నారు. ఆడవారికి గర్భస్రావం కలగకుండా నిరోధించేందుకు వ్రతం పేరుతో పోషకాహారాన్ని తినిపించడమనే శాస్త్రీయత ఉందని చెబుతారు.

శ్రమైక జీవన సౌందర్యం



కొయ్యానపేట సమీపంలో 19-ఆర్ కాలువ వద్ద పూడిక తొలగిస్తున్న మహిళా రైతులు

పరవళ్లు తొక్కాల్సిన కాలువలు పూడికతో నిండిపోతున్నాయి. నిండుగా కనిపించాల్సిన నారుమళ్లు ఎండిపోతున్నాయి. నీటితీరువా ముక్కుపిండి వసూలు చేయడం తప్ప కాలువలను ప్రక్షాళన చేయని అధికారుల తీరుతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. అందుకే ఎవరినీ దేబిరించలేదు.. అంతా ఒక్కటయ్యారు. స్వచ్ఛందంగా కాలువలను ప్రక్షాళన చేశారు. మక్కువ మండలం వెంకటభైరిపురానికి చెందిన సుమారు 200మంది రైతులు సోమవారం శ్రమదానం చేశారు. ఆర్ఎంసీ పరిధిలోని 19 ఆర్ కాలువ పరిధిలో కొయ్యానపేట నుంచి వెంకటభైరిపురం వరకు సుమారు 5 కిలోమీటర్ల పొడవున పూడికను తొలగించారు. ఈ ఏడాది కొయ్యానపేట వరకు కాలువలో పూడిక తొలగించి, వెంకటభైరిపురం, తూరుమామిడి గ్రామాలకు వెళ్లే 19-ఆర్, 18-ఆర్, 19-ఆర్ఎల్ కాలువలను పట్టించుకోకపోవడంతో చేసేది లేక రైతులే రంగంలోకి దిగారు. ఆయిదేళ్లుగా కాలువల్లో పూడిక తీయకపోవడంతో రైతులే ఏటా పూడిక తొలగిస్తున్నారని 19-ఆర్ కాలువ చైర్మన్ మూడడ్ల పారినాయుడు తెలిపారు. వెంకటభైరిపురం గ్రామానికి చెందిన సుమారు 2500 ఎకరాల్లో రైతులు వరి సాగుకు సమాయత్తమయ్యారు. కానీ సాగునీరందక శ్రమదానానికి పూనుకున్నారు. ఇటీవల తూరుమామిడికి చెందిన 50మంది రైతులు 19-ఆర్ ఎల్ కాలువ పూడికను కూడా తొలగించారు.

- మక్కువ



పాపయ్యవలసలో పూడిక తొలగిస్తున్న రైతులు



'నాలో మురిపెమంతా పాలబువ్వై పంచనీ.. లోలో ఆశలన్నీ నిజమయేలా పెంచనీ' అని ఒక సినీకవి అమ్మ మనసును అక్షరీకరించాడు. బిడ్డతో అమ్మ మురి'పాల' బంధం అనిర్వచనీయం.. ఆరోగ్యకరం. మానవ మేధస్సు ఎంత ఎదిగినా అమ్మ పాలను మించిన పౌష్టికాహారాన్ని శిశువుకు అందించలేకపోతున్నారు. తల్లి పాలతో లభించే వ్యాధి నిరోధక శక్తిని మించింది లేదు. ఎన్ని మాత్రలు మింగినా.. మరెన్ని టానిక్కులు తాగినా ఫలితం లేదు. అమ్మపాల విశిష్టతను తెలిపేందుకే ఏటా ఆగస్టు మొదటి వారంలో 170కి పైగా దేశాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

– జామి

అమ్మ పాలు అమృతం

- అమ్మ పాలతోనే శిశువుకు చక్కని ఆరోగ్యం
- నేటినుంచి తల్లి పాల వారోత్సవాలు
- అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది



తల్లిపాలు పడితేనే శిశువులో ఆరోగ్యవంతమైన పెరుగుదలను చూడగలమని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి బాలల నిధి (యునిసెఫ్) కలిసి 2002లో అంతర్జాతీయ శిశు, బాలపోషణ వ్యూహం మొదలు పెట్టాయి. దానిలో భాగంగా తల్లిపాలు, ప్రాధాన్యం, విశిష్టతను తెలియజేసే కార్యక్రమాలతో ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తున్నాయి. ప్రసవమైనప్పటి నుంచి ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు తాగించాలని సూచించేందుకు ఐసీడీఎస్, ఆరోగ్య, వైద్య శాఖ సిబ్బంది ఆగస్టు 1 నుంచి వారం రోజుల పాటు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

ముర్రుపాలంటే..

బిడ్డ పుట్టిన వెంటనే స్తనం నుంచి వచ్చే మొదటి పాలను ముర్రుపాలు (కొలస్ట్రమ్)అంటారు. సాధారణ పాలు మూడు నుంచి ఆరు రోజుల వరకు తల్లి నుంచి బిడ్డకు లభిస్తాయి. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లి పాలు పట్టించాలి. ఈ పాలు తాగిస్తే శిశువు జీర్ణవ్యవస్థ మెరుగుపడి మలవిసర్జన సాఫీగా జరుగుతుంది.

ప్రయోజనాలు

తల్లిపాలు శిశువుకు సహజమైన ఆహారం. సులభంగా జీర్ణం అవుతుంది. శిశువుకు ఎక్కువ పోషకాహార విలువలున్న ఆహారం అంది ఎదుగుదలకు తోడ్పడుతుంది. శ్వాశకోశ వ్యాధులు, డయేరియా రాకుండా కాపాడుతుంది. ప్రతిరక్షకాలు (యాంటీబాడీస్) ద్వారా బిడ్డ ఎదుగుదలకు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుంది. గొంతు, ఊపిరితిత్తులు, పేగులకు రక్షణ ఇస్తుంది. పాలలో ప్రొటీన్ ద్వారా శిశువుకు సులభంగా జీర్ణం అవుతుంది. తెల్లకణాల ద్వారా వ్యాధికారక వైరస్ బాక్టీరియాల నుంచి రక్షణ కలిగిస్తుంది. ఎక్కువగా ఎమినో ఆమ్లాలు కలిగి ఉండటంతో మెదడు, కళ్లు అభివృద్ధికి సహకరిస్తుంది. శిశు మరణాలు తగ్గుతాయి. తల్లిపాలు తాగని వారికంటే.. తాగిన వారిలో ఐ.క్యూ 8 రెట్లు ఎక్కువగా ఉంటుంది. తల్లి రక్తస్రావాన్ని ఆపుతుంది. రక్తహీనత నుంచి కాపాడుతుంది. తల్లికి గర్భశయ, రొమ్ము క్యాన్సర్ రాకుండా రక్షిస్తుంది. బిడ్డకు పాలు ఇచ్చినంత కాలం తల్లికి గర్భం వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

ఎలా ఇవ్వాలి

శిశువు శరీరం, తల నిటారుగా ఉండాలి. శిశువు నోటికి ఎదురుగా చనుమొన ఉండేలా తిప్పాలి. శిశువు శరీరాన్ని, తన శరీరానికి అదుముకోవాలి. మెడ, భుజాలు మాత్రమే కాకుండా శిశువు శరీరం మొత్తానికి ఆధారం కల్పించాలి.

తల్లిపాలు శ్రేష్ఠం



తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవి. తల్లిపాలు బిడ్డలకు ఇస్తే వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. పిల్లల ఎదుగుదలకు కూడ తల్లిపాలు దోహదపడతాయి. ఏటా ఆగస్టు మొదటివారంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నాం.

– టి.వెంకటరావు, వైద్యాధికారి, అలమండ పీహెచ్‌సీ

ఆరోగ్యవిద్యతో అవగాహన



తల్లిపాలను అందిస్తే కలిగే ప్రయోజనాలపై ఆరోగ్య విద్య ద్వారా గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్నాం. పుట్టిన గంటలోపు తల్లిపాలు తాగించాలి. క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ, మహిళా ఆరోగ్య సహాయకులు, ఆశాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం.

– ఎస్.అనిల్ ప్రేమ్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్.